

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజలకోసం

కరీంనగర్

జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి

బుధవారం 13-8-2025 పేజీలు : 9

## సీఎంగా రేవంత్ పాలనలో సంక్షేమ పథకాలు

- టిఆర్ఎస్ పార్టీ పాలనలో దోపిడీ తప్ప చేసింది శూన్యం
- ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు విమర్శ

కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి ఆగస్టు 12ః సీఎంగా రేవంత్ రెడ్డి రెండు సంవత్సరాలపాలనలో 10 సంక్షేమ పథకాలు ప్రారంభిస్తే వీఆర్ఎస్ పార్టీ 10 సంవత్సరాల పాలనలో రాష్టాన్ని దోసుకుందే తప్ప చేసింది శూన్యమని ఎమ్మెల్యే చింతకుంట విజయ రామారావు విమర్శించారు కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మడిపల్లి పాత మడిపల్లి ఆశన్నపల్లి పెగడపల్లి గ్రామాల్లో సిసి రోడ్లు పాఠశాలల ప్రహరీ గోడల నిర్మాణా లను ఆయన మంగళవారం రోజున ప్రారంభించారు..

మిగతా 3లో...



## 'స్థానికం'పై దృష్టి

కరీంనగర్ : మూడు నెలల్లోగా స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని సుప్రీంకోర్టు ఆదేశాలివ్వడంతో మరో రెండు నెలల్లోనే ఈ ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. ఈ ఎన్నికల్లో విజయం సాధించడమే లక్ష్యంగా ప్రజల వద్దకు వెళ్లేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు సన్నాహాలు చేసుకుంటున్నాయి. కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లు ఇవ్వాలని ఆర్డినెన్స్ జారీ చేసి గవర్నర్‌కు పంపగా ఆయన దానిని కేంద్ర న్యాయశాఖ పరిశీలనకు పంపించారు. కాంగ్రెస్ పార్టీ బీసీ రిజర్వేషన్లను 9వ షెడ్యూల్‌లో చేర్చాలని, ఈ రిజర్వేషన్లపై కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద ధర్నా నిర్వహించింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈ రిజర్వేషన్లను అమలు చేయడం ద్వారా రాష్ట్రంలో ఈ ఎన్నికల్లో పైచేయిగా నిలవాలని రాష్ట్ర ప్రభుత్వం భావించింది. బీసీలనంతా ఒక్కతాటిపైకి తెచ్చి కాంగ్రెస్‌కు అనుకూలంగా వారు నిలిచేలా చేయాలనే వ్యూహంతో ఈ రిజర్వేషన్ల వ్యవహారాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నది. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్ రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్రను నిర్వహించాలని నిర్ణయించారు. మొదటి విడత యాత్రను ఇప్పటికే పూర్తిచేసుకున్న ఆయన ఈ నెల 24న కరీంనగర్ జిల్లాలో తన రెండో విడత యాత్రను ప్రారంభిస్తున్నారు. 24న సాయంత్రం ఆయన చొప్పదండి నియోజకవర్గానికి చేరుకుని 10 నుంచి 15 కిలోమీటర్ల మేరకు ఆ పరిధిలో వచ్చే గ్రామాల్లో పాదయాత్ర నిర్వహించి ప్రజలను కలుసుకుని నేరుగా ముచ్చటిస్తారు. పార్టీ పథకాల గురించి, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చేపట్టిన కార్యక్రమాల గురించి ప్రజలకు వివరిస్తారు. భవిష్యత్‌లో చేపట్టే కార్యక్రమాల గురించి కూడా ఆయన వివరించి ప్రజల్లో ఆయా పథకాలపైన వాటిని అమలు తీరుపైన ఉన్న అభిప్రాయాలను తెలుసుకుని తీసుకురావాల్సిన మార్పులపైన సూచనలను స్వీకరిస్తారు. ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ కూడా ఈ పాదయాత్రలో పాల్గొననున్నారు. 25న వారు ఇదే నియోజకవర్గంలో జరిగే శ్రమదానం కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఉమ్మడి జిల్లా స్థాయిలో విస్తృతస్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేసేందుకు కార్యక్రమం రూపొందించారు. ఈ కార్యక్రమంలో వారు పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత పటిష్టంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలను సూచిస్తారు. స్థానిక సంస్థల్లో మెజార్టీ స్థానాల్లో పార్టీ ప్రతినిధులను గెలిపించుకోవడానికి అనుసరించవలసిన వ్యూహాల గురించి చర్చించి దిశానిర్దేశం చేస్తారని సమాచారం.



### స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు

## ఘనంగా ఏర్పాట్లు

- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

రాజన్న సిరిసిల్ల, ఆగస్టు -12( ప్రజా జ్యోతి) : జిల్లాలో నిర్వహించు స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సంబంధిత అధికారులను ఆదేశించారు.

మిగతా 3లో...

### పెండింగ్ అభివృద్ధి పనులు

## త్వరితగతిన పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, (ప్రజా జ్యోతి), ఆగస్టు-12:- జిల్లాలో పంచాయతీరాజ్ శాఖ ద్వారా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖ పై సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్ష నిర్వహించారు.

మిగతా 9లో...



## ధర్మపురి ప్రెస్ క్లబ్ (ఐజేయు) అధ్యక్షునిగా మధు మహదేవ్



**ధర్మపురి , ఆగస్టు12,ప్రజాజ్యోతిః**
జగిత్యాల జిల్లా ధర్మపురి ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా మధు మహాదేవ్ , ప్రధాన కార్యదర్శిగా బొడ్డు కిషన్ ఎన్నికయ్యారు. స్థానిక కర్నె అక్కపెల్లి కళ్యాణమండపంలో రాష్ట్ర నాయకులు జె.సురేందర్ కుమార్, సీనియర్ జర్నలిస్ట్ సంపాదకులు సంగనభట్ల రామకృష్ణయ్య, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గోపాలచారి,ఆధ్వర్యంలో ఐ జే యు జగిత్యాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చీటీ శ్రీనివాసరావు, సంపూర్ణ చారి మరియు కార్యవర్గ సభ్యుల అధ్యక్షతన జరిగిన సమావేశంలో ధర్మపురి ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మధుమహదేవ్ , ప్రధాన కార్యదర్శిగా బొడ్డు కిషన్ (నమస్తే తెలంగాణ రూరల్), ఉపాధ్యక్షులుగా క్యాదాసు స్వామి (జనం సాక్షి), ముత్తినేని శ్రీనివాస్ (బి ఆర్ కె న్యూస్ ఎలక్ట్రానిక్ మీడియా) సహాయ కార్యదర్శిగా బాకీ రాజన్న (క్రైమ్ న్యూస్), అక్కినపల్లి బాబు కుమార్ ( నవతెలంగాణ) ఆర్గనైజింగ్ సెక్రటరీగా గడిపల్లి వెంకన్న (పవర్), కోశాధికారిగా కర్నే సంతోష్ ( క్యాపిటల్ ఇన్ఫర్మేషన్) ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మధు మహదేవ్ మాట్లాడుతూ యూనియన్ నియమ నిబంధనలు అనుసరించి జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ కోసం అహర్నిషలు కృషి చేస్తానన్నారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని జిల్లా కార్యవర్గ సభ్యులు ఘనంగా సన్మానించారు. జిల్లా అధ్యక్ష కార్యదర్శుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల్లో జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం హరికృష్ణ ,అల్లేరాము, హైదర్ అలీ, కోశాధికారి సిరిసిల్ల వేణుగోపాల్ , సహాయ కార్యదర్శి రాజ్ కుమార్, కార్యవర్గ సభ్యులు పవిత్ర ,శంకర్ గౌడ్ , ధర్మపురి ప్రెస్ క్లబ్ సభ్యులు పాత శ్రీనివాస్ బొంగురాల రాజేష్, చిలువేరి సురేష్, ముప్పట్ల రాజేందర్, కస్తూరి ప్రవీణ్ , కొండా వినయ్ కుమార్ ,రాజారాం నరేష్ ,చీటి సతీష్, తిరుపతి,తదితరులు పాల్గొన్నారు.

## పల్లె దవాఖానాతో - ప్రజలకు మెరుగైన వైద్యం

### ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్



**బీర్ పూర్, ఆగస్టు12, (ప్రజాజ్యోతి)**ఃకేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమలు చేస్తున్న ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కార్యక్రమంలో భాగంగా సారంగాపూర్ మండలం నాగునూరు గ్రామంలో 20 లక్షలతో నిర్మించిన పల్లె దవాఖాన ను మంగళవారం ప్రారంభించి, మొక్కను నాటిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్. అనంతరం గ్రామంలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు 17లక్షల60వేలతో సీసీ రోడ్ల నిర్మాణాలకు భూమిపూజ చేసి రైతువేదికలో నూతనంగా మంజూరైన 1597 తెల్ల రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేయడంతో పాటు మండల కేంద్రానికి చెందిన చెడిపెల్లి నర్సమ్మ దివ్యాంగురాలుకీ జిల్లా సంక్షేమ శాఖ ద్వారా మంజూరైన 50వేల రూపాయల విలువగల చెక్కును అందజేసిన ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ నరసింహ రెడ్డి, గురునాథం మల్లారెడ్డి, డిఎంహెచ్వో ప్రమోద్, ఎమ్మార్వో వహీదుద్దీన్, ఎంపిడిఓ గంగాధర్, డి ఈ మిలింద్, డిప్యూటీ డిఎంహెచ్వో శ్రీనివాస్, %ఎఎంశీ% జితేందర్ రెడ్డి, అధికారులు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు మహిళలు,వైద్య సిబ్బంది, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# లంచం దేశానికే విషపూరిత వ్యాధి!

### -వ్యక్తి నుంచి వ్యవస్థ వరకు బాధ్యతల విశ్లేషణ



ఏసీబీకి పట్టుబడిన బద్రు నాయక్,



సబ్బవరపు శ్రీనివాస్

**జగిత్యాల, ఆగస్ట్12,ప్రజాజ్యోతి:**
భారతదేశం అనే ప్రాచీన నాగరికతలో ఎన్నో విలువలు, సంస్కృతులు, ఆచారాలు, ఆత్మగౌరవం నిండి ఉన్నప్పటికీ, నేటి కాలంలో ఒక విషపూరిత వేదన మన దేశం నాడుల్లో గాఢమవుతోంది. అదే లంచం అనే మహానాశనకారి చెడు. ఇది వ్యక్తి స్థాయి నుండి మొదలై కుటుంబాల గుండెల్లో, విద్యా సంస్థల గదులలో, అధికార యంత్రాంగ బల్లలపై, రాజకీయ వేదికల మీద – ప్రతిచోటా సున్నితంగా వ్యాపించి, దేశ భవిష్యత్తును చీకటి గుహలలోకి నెట్టేస్తోంది. ఈ పరిణామానికి ఒక్కరు కాదు, సమాజంలోని ప్రతి స్థాయి బాధ్యత వహించాల్సిన స్థితిలో ఉంది. వ్యక్తి బాధ్యత
**లంచం** వ్యవస్థకు తొలినాళ్లలో సహకరించేది ఒక్కొక్క వ్యక్తి నుంచి. “పని కావాలంటే లంచం ఇచ్చేయాలి”, “అప్పుడే ఫైలు కదలుతుంది” అనే భావనలు, మొదట చిన్న చిన్న ప్రయత్నాలుగా కనిపించినా, ఇవే అనంత కాలానికీ మిగిలిపోయే అసహజ న్యాయ వ్యవస్థకు బీజం వేశాయి. మనం ఒక పని న్యాయబద్ధంగా కాకుండా, చిల్లిగవ్వలు ఇచ్చి సాధించాలనే తత్వాన్నిలోనికిఆహ్వానించుకుం టున్నాం. తల్లిదండ్రుల పాత్ర:తల్లిదండ్రులు పిల్లలకు మొదటి గురువులు. కానీ కొన్ని కుటుంబాల్లో తల్లిదండ్రులే ప్రభుత్వ కార్యాలయాల్లో పనుల కోసం ‘తేగించు – లంచం పెట్టు’ అని నిదర్శనం చూపుతున్నారు. పిల్లలు ఆచరణలో చూసినదే నిజం అనే కోణంలో పాఠం లా భావిస్తారు. వీరి చేతుల్లోలంచభావన బలపడుతుంది. ఇది లంచానికి మనసులోనే మార్గం వేస్తుంది. ఉపాధ్యాయుల బాధ్యత:విద్యాబుద్ధి నేర్పే ఉపాధ్యాయులు నైతికత విషయంలో జాగ్రత్త వహించాలి. విద్యార్థులకు బుక్ జ్ఞానం మాత్రమే కాకుండా ధర్మం, చట్టం, నైతికత, రాజ్యాంగం పట్ల అవగాహన కల్పించాలి. లంచం పట్ల చైతన్యం విద్యాస్థాయిలోనే మొదలవ్వాలి. ఉపాధ్యాయులు తమ పాత్రను విస్తరించాలి. స్వచ్ఛంద సంస్థలు (ఎన్.జి.ఓ లు):సామాజిక మార్పునకు సంకేతమైన స్వచ్ఛంద సంస్థలు, లంచంపై పోరాటంలో అగ్రభాగంలో ఉండాలి. అవినీతి నివారణ కోసం శిక్షణా శిబిరాలు, యువతలో చైతన్యం, గ్రామస్తులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. ప్రజల్లో న్యాయవిధా నాల పట్ల నమ్మకం కలిగించాలి. పోలీస్ శాఖ మరియు అధికార యంత్రాంగం:న్యాయం నిలబడాలంటే పోలీస్ వ్యవస్థకు శుద్ధత అవసరం. కానీ, అక్కడే లంచం దొంగిలింపుగా మారినప్పుడు సామాన్యుడి న్యాయం అంధంగా మారిపోతుంది. న్యాయం కోసం వచ్చినవారి బాధను పరికించి వారే లంచం అడిగితే, అది ఒక దేశానికి ముక్తాధికారపు అవమానం. రెవెన్యూ శాఖ, మున్సిపల్ శాఖ, రిజిస్ట్రేషన్ శాఖ వంటి ప్రభుత్వ విభాగాలలో ప్రజా ధనానికి రక్షణ ఉండాలి. అధికారాలు దుర్వినియోగానికి కాదు. రాజకీయ నాయకుల పాత్ర:ఇప్పటి రాజకీయాల్లో విలువలకన్నా వ్యాపార ధోరణి ఎక్కువ. ఓట్లు కొనుగోలు చేయడం ద్వారా అధికారాన్ని తీసుకొచ్చిన వారు, ఖర్చు చేసిన సొమ్ము తిరిగి పొందేందుకు వ్యవస్థల్ని దుర్వినియోగం చేస్తున్నారు. ఇది లంచానికి రక్షణ కవచంగా మారుతోంది. రాజకీయ నాయకులు తమ తత్వాన్ని మార్చుకుని ప్రజల పట్ల నిబద్ధత కలిగి ఉంటేనే మార్పు సాధ్యమవుతుంది.

**భారతీయ న్యాయ వ్యవస్థలో లంచానికి శిక్ష-బిఎన్ ఎస్ ప్రకారం:**
భారతదేశం 2023 నుండి అమలులోకి తెచ్చిన భారతీయ న్యాయ సంహిత ప్రకారం లంచం పట్ల గట్టి శిక్షలు ఉండేలా చట్టాలు రూపొందించబడ్డాయి. విభాగం 173:ప్రభుత్వ ఉద్యోగి లంచం తీసుకుంటే కనీసం 3 సంవతరాల నుండి 7 సంవత్సరాల వరకు కఠినమైన శిక్ష విధించబడుతుంది. దీనికి తోడు జరిమానా కూడా ఉంటుంది. లంచం ఇచ్చే వ్యక్తికీ శిక్షే ఉంటుంది. అతను సహకరించినంత మాత్రాన తప్పించుకోలేడు. అతడిపై కూడా నేరం నమోదు అవుతుంది. ట్రాప్ కేసుల ద్వారా లంచం తీసుకునే వారిని అరెస్ట్ చేయవచ్చు. అంగీకారమున్నా, వ్యతిరేకత ఉన్నా – చట్టం కఠినంగా వ్యవహరిస్తుంది. కానీ సమస్య ఏంటంటే, చట్టాలు ఉన్నా వాటి అమలు విషయంలో ఉదాసీనత, కేసుల విచారణలో ఆలస్యం, పోలీసులు–అధికారులు రాజకీయ ఒత్తిళ్లకు లోనవడం వల్ల ప్రజలకు న్యాయం ఆలస్యం అవుతోంది.

**ధర్మ గ్రంథాలలో లంచంపై స్పష్టత: సనాతన ధర్మం**:
“అన్యాయం పథంలో సంపాదించిన ధనం–నాశనానికి నాంది.”ధర్మశాస్త్రాల ప్రకారం, ‘లభ్యత దుష్టపథేన’ అంటే – దుష్ట మార్గాల్లో సంపాదించబడిన సంపద మనిషిని, అతని కుటుంబాన్ని, కులాన్ని నాశనం చేస్తుంది. లంచం అన్నది మానవతా ధర్మానికి వ్యతిరేకమైన నేరపూరిత మార్గం.
**బైబిల్:**“లంచం స్వీకరించకు, అది సత్యాన్ని చూపే వారి కన్ను మూసేస్తుంది.”(ఎగ్జోడస్ 23:8)లంచం తీసుకునేవారికి దేవుని కోపం వస్తుందని, దానివల్ల సత్యం వక్రీకరించబడు తుందని హెచ్చరిస్తుంది.
**ఖురాన్:**“మీరిచ్చే లంచం ద్వారా ఇతరుల సంపదను అన్యాయంగా స్వాధీనం చేసుకోకండి.” (సూరా అల్ బఖరా 2:188)ఖురాన్ ప్రకారం లంచం మానవ సమాజాన్ని అపవిత్రంగా, దుర్మార్గంగా చేస్తుంది. అల్లా దృష్టిలో ఇది ఘోరమైన పాపం. యువత భవిష్యత్ మార్గదర్శులు కావాలి:భారత యువత చైతన్యవంతంగా ఉండాలి. విద్యార్థి జీవితంలో నుంచే నైతికత, రాజ్యాంగం,చట్టపరమైన అవగాహన పెంపొందించాలి. విద్యా సంస్థలు “లంచం లేని సమాజం –మన లక్ష్యం” అనే దృక్కోణంతో విద్యార్థులకు పాఠాలు చెప్పాలి. న్యాయం కోసం పోరాడే ధైర్యం కలిగిన యువతే మార్పు తేవగలదు. పాఠశాల స్థాయిలో “భారత రాజ్యాంగం”, “నాయకత్వం”, “చట్టాలపై అవగాహన” వంటి అంశాలను విద్యావిధానంలో భాగం చేయాలి. విద్యార్థులు లంచం తీసుకోకుండా, ఇవ్వకుండా జీవించాలన్న తపన కలిగి ఉండాలి. యువతే మార్పు మార్గాన్ని చూపగలదు. చివరగా లంచం ఇచ్చిన నేరమే తీసుకున్న నేరమేలంచం అనేది చట్టపరమైన నేరమే కాదు, మానవతా విలువల పతనానికి సంకేతం. ఇది దేశ ఆర్థిక వ్యవస్థను నలగదీస్తోంది. ఒక్కొక్కరి బాధ్యత ద్వారా పెద్ద మార్పు సాధ్యమవుతుంది. వ్యక్తి మారాలి – కుటుంబం మారాలి – విద్యా వ్యవస్థ మారాలి –పాలనా వ్యవస్థ మారాలి –రాజకీయ వ్యవస్థ మారాలి. అంతే కాదు–చట్టాలపై నమ్మకం పెరగాలి –అవగాహన పెరగాలి – యువత నైతికత పట్ల మేలుకోవాలి. ఈ మార్పు కోసం నువ్వు ముందుకు రావాలి!నీవే మార్పుకు నేత!నీవే ధర్మ రక్షకుడు!జైధర్మం – జైహింద్!లంచం లేని భారతదేశం – మన కల, మన కర్తవ్యం!

## ప్రభుత్వ భూమి ఆక్రమణకు యత్నం అడ్డుకున్న అధికారులు

**కొడిమ్యాల,ఆగస్ట్ 12,(ప్రజాజ్యోతి):**
అనుమతులు లేకుండా ప్రభుత్వ భూమిని అక్రమించుకునేందుకు గ్రామస్తులు భూమిని చదునుచేస్తుండగా అధికారులు అడ్డుకున్నారు. కొడిమ్యాల మండలం కోనాపూర్ గ్రామంలోని సర్వే నెం. 192, 348లో గల ప్రభుత్వ భూమిని అదే గ్రామానికి చెందిన వారు చదును చేస్తూ అక్రమించుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. సమాచారం అందుకున్న ఆర్ ఐ కరుణాకర్ మండల సర్వేయర్,ఫారెస్ట్ అధికారుల సహాయంతో అడ్డుకోవడం జరిగింది.



# సీఎంగా రేవంత్ పాలనలో సంక్షేమ పథకాలు

## టిఆర్ఎస్ పార్టీ పాలనలోసంవత్సరాల్లో దోపిడీ తప్ప చేసింది శూన్యం

### ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు విమర్శ

**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి ఆగస్టు 12:**
సీఎంగా రేవంత్ రెడ్డి రెండు సంవత్సరాలపాలనలో 10 సంక్షేమ పథకాలు ప్రారంభిస్తే వీఆర్ఎస్ పార్టీ 10 సంవత్సరాల పాలనలో రాష్ట్రాన్ని దోసుకుందే తప్ప చేసింది శూన్యమని ఎమ్మెల్యే చింతకుంట విజయ రామారావు విమర్శించారు కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మడిపల్లి పాత మడిపల్లి ఆశన్నపల్లి పెగడపల్లి గ్రామాల్లో సిసి రోడ్లు పాఠశాలల ప్రహరీ గోడల నిర్మాణా లను ఆయన మంగళవారం రోజున ప్రారంభించారు ఇందిరమ్మ గృహాలకు ముగ్గులు పోసి మంజూరు పత్రాలను అందజేశారు మండల కేంద్రంలోని పాండవుల గుట్ట సమీపంలో రూపాయలు మూడుకోట్ల నరతో ఏర్పాటు చేసే సోలార్ ప్లాంట్ కు ఆయన శంకుస్థాపన చేశారు ప్రభుత్వం చేపడుతున్న పనులను వివరించారు ఈ కార్యక్రమంలో కేడీసీసీ రవీందర్రావు మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు ఘాజనవేన



సదయ్య ఎంపీ ఓ ఆరిఫ్ వివిధ గ్రామాల మాజీ సర్పంచులు ఎంపిటిసిలు సింగిల్ విండో డైరెక్టర్లు మార్కెట్ డైరెక్టర్లు వివిధ శాఖల అధికారులు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ బిసి గర్జనకు వేలాదిగా తరలి వెళ్దాం

### పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), ఆగస్టు 12:**
బీసీ బిడ్డలుగా ప్రతి ఒక్కరు కరీంనగర్ లో ఈనెల 14వ తారీఖున జరిగే బిఆర్ఎస్ పార్టీ బీసీ గర్జనకు తరలి వెళ్లాలని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం పెద్దపల్లి బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో కార్యకర్తల నియోజకవర్గస్థాయిలో ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గం నుండి వేలాదిగా కరీంనగర్ లో జరిగే బీసీ గర్జనలో పాల్గొనాలని, కాంగ్రెస్ పార్టీ బీసీలకు చేస్తున్న అన్యాయాలను ప్రజలందరికీ తెలియజెప్పాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ బిసి లకు ఇచ్చిన 42% రిజర్వేషన్ కోసం చిత్తశుద్ధితో లేదని, ఆర్డినెన్స్, ధర్నాలు అంటూ కాలం వెళ్లబుచ్చి, చివరకు రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయ్యాక బీసీ రిజర్వేషన్లు సాధించుకుంటామంటూ చేతులెత్తేసిందని ఎద్దేవా చేశారు. ఈ విధంగా బీసీలకు అన్యాయం చేసి వారి తప్పిదాలను, చేతగానితనాన్ని ప్రతిపక్ష పార్టీల పైకి నెట్టివేసే క్రమంలో తప్పుడు ప్రచారాలను బీసీ బిడ్డల్లోకి పంపిస్తుందని, గ్లోబల్ ప్రచారాలు చేస్తుందని, వాటిని తిప్పి కొట్టి వాస్తవాలను తెలియజెప్పే దిశలో బిఆర్ఎస్ పార్టీ కరీంనగర్ బీసీ గర్జనకు పిలుపునిచ్చిందని, ఈ గర్జన కార్యక్రమానికి బీసీ బిడ్డలు పెద్ద ఎత్తున పెద్దపల్లి నియోజకవర్గం నుండి వేలాదిగా తరలివెళ్లి బీసీ గర్జనను విజయవంతం చేయాలన్నారు. గతంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం అధికారికంగా కాకున్నా, అనధికారికంగా 50 శాతానికి పైగా బిసి బిడ్డలకు స్థానిక సంస్థల ఎలక్షన్ లో అవకాశం కల్పించిందన్నారు. మార్కెట్ కమిటీ పాలకవర్గాలలో అన్ని కులాల వారికి అవకాశం తీసుకువచ్చిన ఘనత బి ఆర్ఎస్ ప్రభుత్వానిదే అని కొనియాడారు. 50 సంవత్సరాలకే గౌడన్నలకు, చేనేత కార్మికులకు పెన్షన్ కల్పించిన ఘనత కేసిఆర్ బి ఆర్ ఎస్ ప్రభుత్వాన్నిదని పేర్కొన్నారు. యాదవులకు గొర్లు, ముదిరాజులకు చేప పిల్లలు, రజకులకు, నాయి బ్రాహ్మణులకు ఉచిత విద్యుత్తు ఇలా అనేక కార్యక్రమాలను బీసీ బిడ్డల అభివృద్ధి కోసం తీసుకువచ్చింది బి ఆర్ఎస్ ప్రభుత్వం మని పేర్కొన్నారు. ఇలా అన్ని విషయాలలో బీసీలకు ఎంతో ప్రాధాన్యత, మరోవైపు వారి అభివృద్ధి కోసం కార్యక్రమాలు బి ఆర్ఎస్ ప్రభుత్వం చేసిందని, కానీ దానిని మనం చెప్పుకోలేదని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈరోజు బీసీల కోసం ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయకున్నా కాంగ్రెస్ పార్టీ ప్రతిక్షణం అబద్ధాలతో, అసత్యాలు ప్రచారం చేస్తుందని, కానీ ఆనాడు మనం బీసీల అభివృద్ధి కోసం చేసిన వాస్తవాలను కూడా ప్రచారం చేసుకోలేదన్నారు. వారు చేసిన అబద్ధాల గ్లోబల్ ప్రచారాలను ప్రజలు నమ్మి వారికి అవకాశం ఇస్తే, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా తిరిగి అవే అబద్ధాలను ప్రచారం చేస్తున్నారని తెలిపారు. ఈ అబద్ధాల ప్రచారాలను ప్రజలందరికీ తెలియ చెప్పాల్సిన బాధ్యత బి ఆర్ఎస్ కార్యకర్తలపైన ఉన్నదని పేర్కొన్నారు.ఆనాడు ఇచ్చిన ప్రతి జిల్లా కేంద్రంలో బీసీల కోసం ఒక పెద్ద కన్వెన్షన్ హాల్, స్టడీ సెంటర్ ఇంతవరకు పట్టించుకున్న పాపాన పోలేదు. గౌడ సోదరులకు ప్రతి గ్రామంలో 5 ఎకరాలు ఇచ్చి ఈతవనం పెట్టిస్తారని ఇచ్చిన హామీ, రెండు సంవత్సరాలు పూర్తి కావస్తున్న హామీగానే పోయిందన్నారు. గతంలో ఈత చెట్లు బి ఆర్ఎస్ ఆధ్వర్యంలో హరితహారంలో భాగంగా మనం నాటామని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. యాదవ సోదరులకు గొర్రెల పంపిణీ కార్యక్రమం పట్టించుకోవడం లేదని, ప్రతి కులానికి పద్మశాలిలకు, గౌడ కులస్తులకు, నాయి బ్రాహ్మణులకు, విశ్వబ్రాహ్మణులకు, వడ్డెరలకు, రజకులకు, మున్నూరు కాపులకు, యాదవులకు, ముదిరాజులకు ఇలా అందరికీ కార్పొరేషన్ ఇస్తానని చెప్పిన ఎన్నికల హామీ ఇంతవరకు దాని ఊసే లేదన్నారు. ఇలా ఎన్నో హామీలను ఇచ్చి, రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోని విషయాన్ని, ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు. అలాగే చాలా ముఖ్యంగా బీసీ సంక్షేమానికి సంవత్సరానికి 20వేల కోట్లు మంజూరు చేస్తానని చెప్పి , ఈ ప్రభుత్వం ఏర్పడి రెండవ సంవత్సరం పూర్తి అవుతున్న 20 పైసలు కూడా మంజూరు చేయలేదన్నారు.మహిళలకు ఇస్తానని చెప్పిన 2500, చేయూతలో పెంచుతానన్న చెప్పిన 4000 పెన్షన్ ఊసే లేదన్నారు. రెండు సంవత్సరాల కాలంలో రెండు నెలల పెన్షన్ కూడా రాలేదని వృద్ధులు చెప్పడం శోచనీయమన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారెంటీలు, 420 హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిందని, ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు సుమారు రెండు లక్షల కోట్లు అప్పులు తెచ్చినా కానీ, ప్రజలకు ఇచ్చిన హామీలు మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. ఈ కాంగ్రెస్ పార్టీ ఏదైతే మోసం చేసిందో, అబద్ధాలు చెప్పిందో, మభ్యపెట్టిందో ఈ వాస్తవాన్ని ప్రజలందరికీ బి ఆర్ ఎస్ నాయకులు తెలియజెప్పాలి పిలుపునిచ్చారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు

### - జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ



**రాజన్న సిరిసిల్ల, ఆగస్టు -12( ప్రజా జ్యోతి) :**
జిల్లాలో నిర్వహించు స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పోలీస్ పరేడ్ మైదానంలో జరుగుతాయని, జిల్లాలోని ప్రతి శాఖకు చెందిన అధికారులు , సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు వేడుకలకు తప్పనిసరిగా హాజరు కావాలని, అటెండెన్స్ తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నేపథ్యంలో వివిధ శాఖల ద్వారా స్టాళ్ల ప్రదర్శన చేపట్టాలని, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ ప్రసంగం రూపోందించాలని అన్నారు. దేశ భక్తి గేయాలతో కూడిన నృత్య ప్రదర్శనలు సాంస్కృతిక కార్యక్రమాల క్రింద ఏర్పాటు చేయాలన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణ వీలుగా పోలీస్ పరేడ్ మైదానంను పూర్తి స్థాయిలో శుభ్రం చేయాలని కలెక్టర్ సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సంబంధించి ఫ్లాగ్ ఏర్పాట్లు, గ్రౌండ్ సిద్దం చేయడం మొదలగు ఏర్పాట్లు పోలీస్ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని అన్నారు.విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బంది ప్రశంసా పత్రాలు అందజేసేందుకు ప్రతిపాదనలు ఆగస్టు 14 లోపు పంపాలని కలెక్టర్ తెలిపారు. ముఖ్య అతిథి సందేశం అందించేందుకు వీలుగా స్పీచ్ కాపీ రూపకల్పనకు ప్రతి శాఖ క్లుప్తంగా నివేదికలను డి.పి.ఆర్.ఓ కు అందజేయాలని అన్నారు. స్వాతంత్ర్య వేడుకల డయాస్ , సీటింగ్ ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని ప్రోటోకాల్ ప్రకారం సీటింగ్ ఏర్పాట్లు చేయాలని, దీనిని అప్రమత్తంగా నిర్వహించాలని అన్నారు. స్వాతంత్ర్య వేడుకలకు స్వాతంత్ర్య సమర యోధులను ఆహ్వానించాలని అన్నారు. జిల్లాలో నేత కార్మికులు , ప్రాముఖ్యమైన వ్యక్తులు వేడుకలకు హాజరయ్యేలా చూడాలని అన్నారు. ప్రతి ప్రభుత్వ శాఖ వారి కార్యాలయంలో వేడుకల నిర్వహించి, జిల్లాలో జరిగే వేడుకలకు హాజరు కావాలని అన్నారు. పట్టణంలోని స్వశక్తి మహిళా సంఘాల ప్రతినిధులు హాజరయ్యేలా మెప్మా అధికారులు చర్యలు తీసుకోవాలని, అదే విధంగా ఏఎన్ఎం ఆధ్వర్యంలో వైద్య బృందాలచే శిభిరాలు ఏర్పాటు చేయాలని అన్నారు.స్వాతంత్ర్య వేడుకల అవసరమైన మేర త్రాగు నీటి క్యాన్లు మున్సిపల్ కమిషనర్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ప్రాదాన్యత అంశాలకు సంబంధించి స్టాల్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు జిల్లా అధికారులు, మున్సిపల్ కమీషనర్లు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 12, (ప్రజాజ్యోతి) :**
భారీ వర్షాల నేపథ్యంలో కరీంనగర్ కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 13 నుండి 17 వరకు రాష్ట్రంలో భారీ వర్షాలు కురువనున్నాయని వాతావరణ శాఖ సూచనల మేరకు ముందు జాగ్రత్త చర్యగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వర్షాల నేపథ్యంలో సహాయం కోసం 0878 2997247 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేయాలని తెలిపారు. కంట్రోల్ రూమ్ సేవలు 24 గంటలు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. జిల్లా, మండల స్థాయి అధికారులు తమ తమ కార్యాలయాల్లో అందుబాటులో ఉండాలని ఆదేశించారు. వర్షాల కారణంగా ఎక్కడైనా ఇబ్బందులు ఎదురైతే సమస్యలు పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.

# కరీంనగర్ జిల్లాలో నిర్వహించ తలపెట్టిన బిసి కథన బేరి వాయిదా

కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 12, (ప్రజాజ్యోతి) : వెనుకబడిన తరగతులకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయుటకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ డిమాండ్ చేయు నిమిత్తం కరీంనగర్ నగరంలో కరీంనగర్ పూర్వ జిల్లా భారత రాష్ట్ర సమితి పార్టీ ఆధ్వర్యంలో బీసీ కథనభేరి కార్యక్రమం నిర్వహించుటకు ఏర్పాట్లు జరుగుతున్నక్రమంలో కానీ ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో తేదీ 14, 15, 16,17 తేదీలలో అతి భారీ వర్షాలు పడే అవకాశమున్నట్లు ప్రభుత్వ వాతావరణ శాఖ సూచనలు మేరకు, ప్రభుత్వ ముందస్తు హెచ్చరికల దృష్టి యందుచుకొని తేదీ 14. 8.25 గురువారం రోజున భారత రాష్ట్ర సమితి పూర్వపు జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన బిసి కథన బేరి వాయిదా వేస్తున్నామని బిఆర్ఎస్ కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. తదుపరి వాతావరణం అనుకూలించిన తరువాత నిర్వహించబడుటకు తేదీ నిర్ణయించుటకు చర్యలు తీసుకుంటామనీ కావున భారత రాష్ట్ర సమితి కార్యకర్తలు బిఆర్ఎస్ అభిమానులు గమనించగలరనీ కోరుతున్నామని ఒక ప్రకటనలో తెలిపారు.

# మృతి చెందిన బీజేపీ కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సాయం

**- రూ.10వేలు అందజేసిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మెరుగు హనుమంతు గౌడ్**

రామగిరి, ఆగస్ట్ 12 (ప్రజాజ్యోతి) : కల్వచర్ల గ్రామానికి చెందిన సీనియర్ బీజేపీ నాయకుడు బత్తిని నర్సయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందడంతో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మెరుగు హనుమంతు గౌడ్ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేసి రూ. 10వేల ఆర్థిక సాయం అందజేశారు. మంగళవారం ఆయన నర్సయ్య స్వగ్రామం కల్వచర్ల కీ వెళ్లి, మృతుని కుటుంబ సభ్యులు భార్య స్వరూప, కుమారుడు రజనీకాంత్‌లను పరామర్శించారు. మాజీ ఎంపీటీసీ ఫోరం జిల్లా అధ్యక్షుడు మొల్కురి శ్రీనివాస్, నర్సయ్య కుటుంబం ఆర్థిక పరిస్థితిని వివరించగా, వెంటనే స్పందించిన హనుమంతు గౌడ్ రూ.10వేలు ఆర్థిక సహాయం అందించారు. బీజేపీ కార్యకర్తల పార్టీ అని, వారి శ్రేయస్సు కోసం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటామని ఆయన తెలిపారు. బత్తిని నర్సయ్య మరణం చాలా బాధాకరమని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని



కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యావంతుల వేదిక చైర్మన్ కదరి కళాధర్ రెడ్డి, బీజేపీ నాయకులు దొంతుల సురేష్, గుండా శంకరయ్య, తాళ్లపల్లి కృష్ణ గౌడ్, విశ్వ హిందూ పరిషత్ నాయకులు సురేంద్ర గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గట్టు వామన్‌రావు హత్య కేసులో అసలు నిందితులకు శిక్ష తప్పదు

**- సుప్రీంకోర్టు ఆదేశాలను స్వాగతించిన మంత్రి శ్రీధర్‌బాబు**

రామగిరి, ఆగస్ట్ 12 (ప్రజాజ్యోతి) : గట్టు వామన్‌రావు దంపతుల హత్య కేసును సీబీఐకి అప్పగించాలని సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మంగళవారం స్వాగతించారు. ఈ తీర్పు న్యాయవ్యవస్థపై ప్రజల్లో నమ్మకాన్ని మరింత బలపరిచిందని అన్నారు. ఈ కేసులో అసలు దోషులు, వారికి సహకరించిన అప్పటి ప్రభుత్వ పెద్దలు శిక్షించబడితేనే వామన్‌రావు కుటుంబానికి నిజమైన న్యాయం జరుగుతుందని మంత్రి స్పష్టం చేశారు. మంథని పట్టణంలో నడిరోడ్డుపై ఒక అడ్వకేట్ దంపతులను చంపిన దారుణ ఘటనపై అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం మౌనం వహించిందని ఆయన విమర్శించారు. నిష్పక్షపాత విచారణ జరగకుండా, అసలు హంతకులను కాపాడే ప్రయత్నం జరిగిందని ఆరోపించిన శ్రీధర్‌బాబు, కుమారుడు, కోడలిని కోల్పోయిన వృద్ధ తల్లిదండ్రుల వేదనను పాలకులు పట్టించుకోలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ, ప్రజాసంఘాలు సీబీఐ విచారణ కోసం పునఃపునా డిమాండ్ చేసినా, అప్పటి ప్రభుత్వం దానిని పట్టించుకోలేదన్నారు. నాకు న్యాయవ్యవస్థపై




పూర్తి విశ్వాసం ఉంది. చివరికి న్యాయమే గెలుస్తుందని శ్రీధర్‌బాబు ధీమా వ్యక్తం చేశారు.

# ఆగస్టు 21 లోపు మైనారిటీలు వివిధ కోర్సులలో శిక్షణ కొరకు దరఖాస్తులు చేసుకోవాలి

**... జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి జె.రంగా రెడ్డి**

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజాజ్యోతి), ఆగస్టు-12: ఆగస్టు 21 లోపు మైనారిటీలు వివిధ కోర్సులలో నాలుగు నెలల బేసిక్ ఫౌండేషన్ కోర్సు శిక్షణ కొరకు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి జె.రంగా రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లాలో అర్హులైన మైనార్టీలు (ముస్లిం, క్రిష్టియన్, సిక్కు బౌద్ధులు ,జైనులు పార్సికులు) నుండి వివిధ కోర్సులలో నాలుగు నెలల బేసిక్ ఫౌండేషన్ కోర్సు శిక్షణ శిక్షణ కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని తెలిపారు.

గ్రూప్స్, రైల్వే రిక్రూట్మెంట్ బోర్డ్, స్టాఫ్ సెలక్షన్ కమిటీ, బ్యాంకింగ్ మొదలైన వివిధ పోటీ పరీక్షలకు సంబంధించి 4 నెలల బేసిక్ ఫౌండేషన్ కోర్సును అర్హులైన మైనారిటీ అభ్యర్థులకు ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు.

అర్హత గల మైనారిటీ అభ్యర్థులు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ పెద్దపల్లి కార్యాలయంలో ఆగస్టు 21,2025 లోపు దరఖాస్తులు సమర్పించాలని, దరఖాస్తు తో పాటు విద్యార్హత సర్టిఫికెట్లు జత పరచాలని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఆకాశ్ ఇన్విక్టస్ ఏస్ టెస్ట్

**- ప్రతిభావంతులకు స్కాలర్‌షిప్‌లు**

కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 12, (ప్రజాజ్యోతి): ప్రతిభావంతులైన విద్యార్థులకు ఉన్నత స్థాయి శిక్షణ అందించాలనే లక్ష్యంతో ఆకాశ్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ లిమిటెడ్ (ఏఈఎస్ఎల్) 'ఇన్విక్టస్ ఏస్' పేరుతో ప్రత్యేక జాతీయ స్థాయి అర్హత, స్కాలర్‌షిప్ పరీక్షను




ప్రారంభించింది. జేఈఈ అడ్వాన్స్‌డ్ ప్రిపరేషన్ కోసం రూపొందించిన 'ఆకాశ్ ఇన్విక్టస్' ప్రోగ్రాంలో ప్రవేశానికి ఈ పరీక్ష ఆగస్టు 24, 31, సెప్టెంబర్ 7 తేదీల్లో జరగనుంది. నగరంలోని ఆకాశ్ ఇనిస్టిట్యూట్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆ సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ, 8వ తరగతి నుంచి 12వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు ఈ పరీక్షకు అర్హులని తెలిపారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారికి 100 శాతం వరకు స్కాలర్‌షిప్‌లు, ఆకర్షణీయమైన నగదు బహుమతులు లభిస్తాయని పేర్కొన్నారు. దరఖాస్తు రుసుము రూ.300గా ఉంటుందని, ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానాలకు ఒకే రుసుము వర్తిస్తుందని తెలిపారు. ముందుగా దరఖాస్తు చేసుకునే వారికి 50 శాతం రాయితీ వర్తిస్తుందన్నారు. ఆన్‌లైన్ పరీక్షకు మూడు రోజుల ముందు, ఆఫ్‌లైన్ పరీక్షకు ఏడు రోజుల ముందు దరఖాస్తు సమర్పించాలని, పరీక్ష తేదీకి ఐదు రోజుల ముందు అడ్మిట్ కార్డులు జారీ అవుతాయని వివరించారు. విద్యార్థులు వెబ్‌సైట్ ద్వారా లేదా సమీపంలోని ఆకాశ్ సెంటర్‌ను సంప్రదించి నమోదు చేసుకోవచ్చని సూచించారు. ఈ సమావేశంలో ఆకాశ్ అసిస్టెంట్ డైరెక్టర్ సుమన్ గౌడ్, రీజినల్ సేల్స్ గ్రోత్ హెడ్ రవి కిరణ్, బ్రాంచ్ హెడ్ నిరంజన్ కుమార్ పాల్గొన్నారు.

# కత్తితో దాడి చేసి గాయపరిచిన వ్యక్తి అరెస్ట్

కోరుట్ల ఆగస్ట్ 12 ప్రజాజ్యోతి ప్రతినిధి: కత్తితో దాడి చేసి గాయపరిచిన వ్యక్తిని అరెస్ట్, రిమాండ్ కు తరలించినట్లు కోరుట్ల ఎస్సై చిరంజీవి తెలిపారు. ఎస్సై చిరంజీవి తెలిపిన వివరాల ప్రకారం..కోరుట్ల పట్టణంలోని బంజారా నగర్ కాలనీకి చెందిన లకావత్ గణేష్ కు, ఇదే పట్టణానికి చెందిన శ్రీనివాసా రోడ్ నివాసితుడు పోతువంచ గిరిరాజ్ ల మధ్య గతంలో ఐచర్ వ్యాన్ డబ్బుల విషయంలో జరిగిన గొడవలు మనసులో పెట్టుకొని లకావత్ గణేష్ ఈ నెల 10,వ తేదీ ఆదివారం రోజున రాత్రి సుమారు 11:30 గంటలకు పోతువంచ గిరిరాజును చంపాలనే ఉద్దేశంతో కత్తితో దాడి చేయగా, అతను తప్పించుకోగా, పోతువంచ గిరిరాజ్ ఎడమ తొడకు కత్తి గాయాలయ్యాయి. పోతువంచ గిరిరాజు దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి మంగళవారం నేరస్థుడిని రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై చిరంజీవి తెలిపారు.


# లాటరీ పద్ధతిలో హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ నందు సీట్ల కేటాయింపు

**...జిల్లా ఎస్సి అభివృద్ధి అధికారి బి.వినోద్ కుమార్**

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), ఆగస్టు- 12: 2025-26 విద్యా సంవత్సరానికి హైదరాబాద్ లోని బేగంపేట, రామంతా పూర్ పబ్లిక్ స్కూల్లో 1వ తరగతి(ఇంగ్లీష్ మీడియం)లో సీట్ల కేటాయింపు లాటరీ పద్ధతిలో పూర్తి చేశామని జిల్లా ఎస్సి అభివృద్ధి అధికారి బి.వినోద్ కుమార్ అన్నారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా ఎస్సి అభివృద్ధి అధికారి బి.వినోద్ కుమార్ హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ (బేగంపేట) నందు ప్రవేశాల కొరకు లాటరీ పద్ధతిన ఎంపిక ప్రక్రియను చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్సి అభివృద్ధి అధికారి బి.వినోద్ కుమార్ మాట్లాడుతూ, జిల్లాకు చెందిన ఎస్సీ విద్యార్థిని, విద్యార్థులకు మొత్తము (2) సీట్లు కేటాయించడం జరిగిందని అన్నారు. ఆసక్తి, అర్హత ఉన్న వారి నుంచి దరఖాస్తులను స్వీకరించామని, కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో, తల్లిదండ్రుల సమక్షంలో లాటరీ పద్ధతిన హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ ప్రవేశాల కోసం విద్యార్థులను ఎంపిక చేసామని అన్నారు. ఒకటవ తరగతిలో రాంపల్లి గ్రామానికి చెందిన కాదాసీ సిసిర, మేడిపల్లి గ్రామానికి చెందిన దొబ్బిలల అద్విత్ కుమార్ లను లక్కీ డ్రాప్ ద్వారా ఎంపిక చేశామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి బి మాధవి, ఈ డి ఎస్ సి కార్పొరేషన్ కే నరేందర్, విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మపురి కోర్టులో విధులు బహిష్కరణ

**ధర్మపురి, ఆగస్ట్12, ప్రజాజ్యోతి:**కొమురం భీం జిల్లా ఆసిఫాబాద్ బార్ అసోసియేషన్ పిలుపు మేరకు, ఆసిఫాబాద్ కోర్టులో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ గా విధులు నిర్వహిస్తున్న శ్రీ పి.నరహరి పైన జరిగినటువంటి దాడిని ఖండిస్తూ , మంగళవారం రోజున ధర్మపురి కోర్టు విధులు బహిష్కరించారు ఈ నిరసనలో భాగంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు అలుక వినోద్ కుమార్, మాట్లాడుతూ అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ వెంటనే అమలు చేయాలని, మరియు అడ్వకేట్ నరహరి గారి పైన దాడి చేసిన వ్యక్తులపై హత్య ప్రయత్నం కేసు పెట్టి నిందితులని శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వినోద్ కుమార్, ప్రధాన కార్యదర్శి మామిడాల శ్రీకాంత్ కుమార్, మరియు రౌతు రాజేష్, అప్పల నిరంజన్, ఏజిపి ఇమ్మడి శ్రీనివాస్, బందెల రమేష్ , రామడుగు రాజేష్, కస్తూరి శరత్ ,సుంకే రాజు, కలమడుగు కీర్తి తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.


BAR ASSOCIATION - DHARMAPURI
Reg.No( 250/2022 ), Court Complex, Dharmapuri- 505425, Dist- Jagtial, Telangana

Aluka Vinod Kumar, President
Bandela Ramesh, Vice-President
Mamidala Srikanth Kumar, General Secretary
Guda Jithendar Reddy, Joint- Secretary
Jajala Ramesh, Treasurer
Sunke Raju, Library Secretary
Bathini Indrakaran, Sports & Cultural Secretary
Senior E.C members: Gaddam Satyanarayana Reddy, Appala Niranjan
Junior EC Member: Oraganti Chandra Shekar, Kasturi Sharath Kumar

Date: 12-08-2025

To,
The Hon'ble Junior Civil Judge - Cum- J.M.F.C
At.DHARMAPURI.

RESOLUTION:-

Sub: Abstain from Court work on 12-08-2025 in view of brutal attack on Sri P.Narahari Advocate, Legal Aid Defense Council at Asifabad, on 06-08-2025 at Asifabad.

All the members of Bar Association Dharmapuri is hereby unanimously resolved to abstain court works i.e. on 12-08-2025 in view of brutal attack on Sri P.Narahari Advocate, member of Asifabad Bar Association as the mark of protest against this heinous act to express considering that Bar Association Dharmapuri unanimously resolved that to abstain court work today.

It is also resolved by the Bar Association Dharmaprui humbly request to the Hon'ble JCJ – Cum - J.M.F.C Dharmapuri kindly not to pass any adverse order an account of non representation of learned Advocates.

12/08/2025
PRESIDENT
BAR ASSOCIATION DHARMAPUR

## విద్యుత్ అధికారులు అప్రమత్తంగా ఉండాలి ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి.

**జగిత్యాల, ఆగస్ట్12,ప్రజాజ్యోతి:**

తెలంగాణలో 2025 ఆగస్టు 13 నుంచి 16 వరకు వరుసగా నాలుగు రోజుల పాటు అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన్న నేపథ్యంలో ఎన్పీడీసీఎల్ పరిధిలోని 17 జిల్లాల పరిధిలో విద్యుత్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి తెలిపారు . మంగళవారం నాడు16 సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించినారు . విధిగా హెడ్ క్వార్టర్ లో ఉంటూ విధులు నిర్వర్తించాలని అన్నారు . ఎప్పటికప్పుడు లోడ్ మానిటరింగ్ చేస్తూ ఉండాలని ఎక్కడైనా అంతరాయాలు సంభవిస్తే వెంటనే మెన్ , మెటీరియల్ సిద్ధంగా ఉంచుకొని వెంటనే పునరుద్ధరణ పనులు చేపట్టాలని అన్నారు .సెలవులు రద్దు చేస్తున్నట్లు తెలిపినారు . మొబైల్ ట్రాన్స్ఫార్మర్ వాహనాలను సిద్ధంగా ఉంచుకోవాలని అన్నారు . షిఫ్ట్ విధానంలో 24 గంటలు విధులు కేటాయించాలని అన్నారు .ముఖ్యమంత్రి సూచనల ప్రకారం వరదల కారణంగాఎక్కడైనా విద్యుత్ సరఫరా లేనట్లయితే ఆ ప్రాంతాలలో జనరేటర్లు ఏర్పాటు చేయాలని కోరారు . ఈ నాలుగు రోజులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు . వినియోగదారులు ఎటువంటి విద్యుత్ సమస్యలు ఉన్న వెంటనే టిజిఎన్ పిడిసిఎల్ టోల్ ఫ్రీ న%శీ%.1912 ద్వారా తెలియచేయగలరని పేర్కొన్నారు.

## లద్నాపూర్ గౌడ్ సంఘం నూతన కమిటీ ఎన్నిక



**రామగిరి, ఆగస్ట్ 12 (ప్రజాజ్యోతి) :**

లద్నాపూర్ గ్రామ గౌడ్ సంఘం నూతన కమిటీనీ మంగళవారం ఎన్నుకున్నారు. గ్రామంలోని ఎల్లమ్మ తల్లి ఆలయంలో సభ్యులందరి ఆమోదంతో గౌడ సంఘం అధ్యక్షుడిగా పొన్నం సత్యనారాయణ గౌడ్, ఉపాధ్యక్షుడిగా వేముల సత్యనారాయణ గౌడ్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు పొన్నం సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ తనను ఈ పదవికి ఎన్నుకున్న సంఘ సభ్యులు, కులబంధువులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. గౌడ్ సంఘం అభివృద్ధి, ఐక్యత, సభ్యుల సంక్షేమం కోసం తాను కృషి చేస్తానన్నారు

## స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా డాగ్ స్క్వాడ్, బీడీ టీమ్ ప్రత్యేక తనిఖీలు




**జగిత్యాల,ఆగస్టు 12, (ప్రజాజ్యోతి) :**

అనుమానాస్పద వస్తువులు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి.జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, రానున్న స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా భద్రతా చర్యలను మరింత బలోపేతం చేశారు. ఈ క్రమంలో డాగ్ స్క్వాడ్ మరియు బాంబ్ డిస్పోజల్ (బీడీ) టీమ్ ఆధ్వర్యంలో జగిత్యాల, కోరుట్ల మెట్ పల్లి లో ప్రధాన ప్రదేశాలు, కార్యాలయాలు, ప్రజా రవాణా కేంద్రాలు, సమావేశ ప్రాంగణాలు, ముఖ్య రహదారులు, వంతెనలు పబ్లిక్ గ్యాదరింగ్ ప్రదేశాల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీల్లో అనుమానాస్పద వాహనాలు, సంచులు, పార్సెల్లు, వదిలివేసిన ప్యాకేజీలు అనుమానాస్పద వ్యక్తులపై ప్రత్యేక దృష్టి పెట్టారు. భద్రతా ప్రమాణాల ప్రకారం ప్రతి ప్రాంతాన్ని సిస్టమేటిక్గా తనిఖీ చేసి,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడడం జరుగుతోంది. ప్రజలు కూడా అపరిచిత వస్తువులు లేదా అనుమానాస్పద పరిస్థితులు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్ కు లేదా 100 నంబర్ కి సమాచారం ఇవ్వాలి అని ఎస్పి అని సూచించారు.స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ప్రశాంతంగా, భద్రత గా జరిగేందుకు పోలీసులు అన్ని రకాల భద్రతా చర్యలు తీసుకుంటున్నారని జిల్లా ఎస్పీ తెలిపారు.




## జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో ఇన్సినిరేషన్ ప్రక్రియ ద్వారా సుమారు రూ: 9 లక్షల విలువ గల 35.96 కిలోల గంజాయి దహనం

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్.**

**జగిత్యాల,ఆగస్టు 12, (ప్రజాజ్యోతి):**

జగిత్యాల జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీసు స్టేషన్ లలో నమోదైన 36 కేసుల్లో నిందితుల నుండి సీజ్ చేసిన ప్రభుత్వ నిషేధిత గంజాయి 35.96 -కిలోలను, ఎన్ డి పి ఎస్ చట్ట ప్రకారం జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో ఇన్సినిరేషన్ ప్రక్రియ ద్వారా పర్యావరణ కాలుష్య నియంత్రణ నిబంధనలను పాటిస్తూ దహనం చేశారు, దహనం చేసిన గంజాయి విలువ సుమారు 9 లక్షలు రూపాయలు ఉంటుందని జిల్లా ఎస్పీ వివరించారు. జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ చైర్మన్ గా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ కమిటీ సభ్యులగా డిఎస్పీ వెంకటరమణ, రిజర్వ్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ ఉన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎన్ డి పి ఎస్ యాక్ట్ లోని నియమనిబంధనల ప్రకారం జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లలో నమోదు చేయనడిన 36 కేసులలో నిల్వ ఉన్న గంజాయిని దహనం చేయడం జరిగిందని తెలియజేసారు. కొందరు అక్రమార్జనలో భాగంగా, గంజాయి సాగు, విక్రయిస్తూ పట్టణ,



గ్రామీణ ప్రాంతాల్లోని యువతను ప్రలోభాలకు గురి చేస్తూ మత్తులోకి దించుతున్నారన్నారు.అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడే వారిని అరికట్టడం కోసం జిల్లా వ్యాప్తంగా పోలీసుల ద్వారా విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహించారు అని తెలిపారు. ఎవరైనా గంజాయి ఇతర మత్తు పదార్థాలను రవాణా చేసిన, అమ్మిన, సేవించిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జెండా ఆవిష్కరణ




**కోరుట్ల ఆగస్ట్ 12 ప్రజాజ్యోతి ప్రతినిధి:**

కోరుట్ల పట్టణంలోని సి.ప్రభాకర్ భవన్ ఏఐఎస్ఎఫ్ కార్యాలయం ముందర ఏఐఎస్ఎఫ్ 90,వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ కోరుట్ల కన్వీనర్ ఎండి ఘనీ మాట్లాడుతూ ఆగస్టు 12,న ఏఐఎస్ఎఫ్ ఆవిర్భవించి 90 సంవత్సరాలు పూర్తి అవుతుందని తెలిపారు. భగత్ సింగ్, రాజు గురు, సుగుదేవ్, ఆజాద్ ప్రేమ్ నారాయణ్, భార్గవ్, బద్రుద్దీన్ ల నాయకత్వాన ఉత్తర్ ప్రదేశ్ రాజధాని లక్నోలో బినారస్ విశ్వవిద్యాలయంలో 1936 ఆగస్టు 12,న ఏఐఎస్ఎఫ్ ఆవిర్భవించిందని అన్నారు. భారతదేశంలో బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడిన మొదటి విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని, ఆనాడు బానిస చెర నుండి మాతృభూమి విముక్తికై విరోచిత స్వాతంత్ర ఉద్యమంలో పోరాడిన విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ మాత్రమేనన్నారు. భరతమాత బానిస సంకెళ్ళ నుండి విముక్తి కావాలని ఎందరో విద్యార్థులు, విప్లవ కిషోర్లు బలిదానం చేసిన ఘనమైన చరిత్ర కలిగిన మన దేశంలో ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ పోరాటాలు, త్యాగాలు ద్యేయంగా దేయంగా ఏర్పాటైన విద్యార్థి సంఘం అని పేర్కొన్నారు. స్వతంత్ర ప్రభుత్వ విద్య పరిరక్షణకై శాస్త్ర విద్యా విధానముకై విద్య కామన్ విద్యా విధానం అమలుకై శాస్త్రీయ విద్యకై నిరంతరం పోరాటం సాగిస్తూ 89 సంవత్సరాలు పూర్తి చేసుకుని 90,వ సంవత్సరంలో అడుగుపెట్టిన మొదటి విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు శివప్రసాద్ ఏఎస్ఎఫ్ నాయకులు, ఏఐఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా అంగారక సంకష్టహర చతుర్థి

**జగిత్యాల,ఆగస్టు 12, (ప్రజాజ్యోతి):** జగిత్యాల పట్టణంలోని గణపతి అలయాల్లో అంగారక సంకష్టహర చతుర్థి పూజలు ఘనమగా నిర్వహించారు. మంగళవారం రోజున వచ్చే సంకష్టహర చతుర్థి నిఅంగరక సంకష్టహర చతుర్థి అని అంటారు. మంగళవారం రోజు అనేది గణపతికి చాలా ప్రీతి కరమైన రోజు అందుకే మంగళవారం రోజున వచ్చే సంకష్టహర చతుర్థి కి ప్రాముఖ్యత ఈ అంగారకసంకష్టహర ~ర్థిసందర్భంగా గణపతి ఆలయంలో భక్తులు బారు తీరి ఘనంగా పూజలు నిర్వహించారు. గణపతికి



సంబంధించిన ఈ పూజ విధానాన్ని ఆచార్య కూర్మచాలం సాయి వివరిస్తూ ఈ చతుర్థిని ఆలంబనగా చేసుకొని చేసే వ్రతాన్ని సంకష్టహర చతుర్థి అంటారు. ప్రతిమాసం కృష్ణపక్షంలో అంటే పౌర్ణమి తరువాత 3,4 రోజుల్లో చవితి వస్తుంది. ప్రదోషకాలంలో (సూర్యాస్తమయ సమయంలో) చవితి ఎప్పుడు వుంటుందొ ఆ రోజున సంకష్టహర చవితిగా లెక్కలోకి తీసుకుంటారు రెండు రోజులు ప్రదోష సమయంలో చవితి ఉండటం సాధారణంగా జరగదు. ఒక వేళ ఎప్పుడైనా అలా జరిగితే రెండవ రోజున సంకటహర చవితిగా తెలుసుకోవాలి. సాధారణంగా ఎక్కువ క్యాలెండర్లలోనూ, పంచాంగాలలోనూ సంకష్టహరచతుర్థి తెలియజేయబడి ఉంటుంది. ఈ వ్రతం ఆచరిస్తే జరగని పని లేదు. ఈ వ్రతాన్ని 12 లేదా 21 నెలలు ఆచరిస్తారు. ఈ సంకట హర వ్రతాన్ని చవితి రోజున ప్రారంభించి. ప్రారంభించే రోజున స్నానానతరం గణపతిని పూజించి,తరువాత ఎరుపు లేద తెలుపు జాకెట్ పీస్ గాని, సుమారు అరమీటరు చదరం గల ఎరుపు లేద తెలుపు రంగుగల కాటన్ గుడ్డను గాని తీసుకొని గణపతి ముందుంచి దానికి పసుపు పెట్టి చిటికెడు కుంకుమ వేసి స్వామిని తలుచుకొని మనసులో వున్న కోరికను మనసార స్వామికి తెలిపి మూడు దోసిళ్ళు (గుప్పిళ్ళు) బియ్యాన్ని అందులో పొయ్యాలి. ఆ తరువాత 2 ఎండు ఖర్జురాలు, 2 వక్కలు, దక్షిణ ఉంచి అందులో వుంచాలి. మనసులోని కోరికను మరోసారి తలచుకొని మూటకట్టాలి. దానిని స్వామి ముందు ఉంచి ధూపం (అగరుబత్తి) వెలిగించి టెంకాయ లేద పళ్ళు నివేదన చేయాలి. ఏదైనా గణపతి ఆలయానికి వెళ్ళి ఆలయం చుట్టు 3,11 లేదా 21 సార్లు ప్రదక్షిణ చేయాలి. వీలైనంత వరకు గణపతికి ఇష్టమైన గరిక వంటి వాటిని సమర్పించాలి. ఆలయానికి వెళ్ళటం సాధ్యం కానప్పుడు ఇంట్లోనే ప్రదక్షిణ చేయవచ్చు. శారీరికంగానూ, మానసికంగానూ స్వామికి ఎంత సేవ చేశామన్నది ముఖ్యం. అంతేకానీ ఎన్ని టెంకాయలు సమర్పించాం, ఎన్ని పళ్ళు నివేదించాం అన్నది ముఖ్యం కాదు. సూర్యాస్తమయం అయిన తరువాత స్నానం చేసి దీపం వెలిగించి స్వామికి లఘువుగా పూజ చేయాలి. "సూర్యాస్తమయం వరకు ఉడికించిన పదార్ధంగాని, ఉప్పు తగిలిన (కలిసిన) / వేయబడిన పదార్ధాలు తినకూడదు". పాలు, పళ్ళూ, పచ్చి కూరగాయలు తినవచ్చు. అనుకున్న సమయం పూర్తి అయ్యేవరకు ఇలాగే ప్రతి సంకటహర చవితికి చేయాలి. చంద్రోదయం తరువాత చంద్రదర్శనం లేదా నక్షత్ర దర్శనం చేసుకొని చంద్రునకు ధూప, దీప, నైవేద్యాలను సమర్పించి మాములుగా భోజనం చేయాలి. నియమం పూర్తి అయ్యాక ముడుపు కట్టిన బియ్యంతో పొంగలి చేసి స్వామికి నివేదించి సాయంత్రం భుజించాలి. ఈ వ్రతం వల్ల ఏది కొరినా సిద్ధిస్తుందని ప్రతీతి. ఈ మొత్తం ఆచరించడం కష్టమని భావించేవారు, ఉపవాసం చేసి, సంకటనాశన గణేశ స్తోత్రం చదివి, దగ్గరలో ఉన్న గణపతి ఆలయాన్ని సందర్శించినా సరిపోతుంది. ఉపవాసం కూడా చేయలేనివారు, కనీసం 4 సార్లు శ్రీ సంకటనాశనగణేశ స్తోత్రం పఠించడం ఉత్తమం.

# జగిత్యాల నియోజకవర్గంలో రేపు మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటన

**జగిత్యాల, ఆగస్టు 12 (ప్రజా జ్యోతి):**
రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రేపు, బుధవారం, ఆగస్టు 13న జగిత్యాల నియోజకవర్గంలో పర్యటించనున్నారు. ఉదయం 9 గంటలకు గొల్లపల్లి చౌరస్తా బైపాస్ రోడ్డులో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొననున్నారు. అనంతరం మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి సోదరుడు దేవేందర్ రెడ్డి కుమార్తె వివాహ వేడుకలో పాల్గొని ఆశీర్వదించనున్నారు.

# జిల్లాలో అర్హులైన మహిళలను సంఘాలలో చేర్చాలి

## జిల్లా గ్రామీణభివృద్ధి శాఖ అధికారి రఘువరణ్




**జగిత్యాలటౌన్, ఆగస్ట్12, ప్రజాజ్యోతి:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ%శీ% కోటి మంది మహిళలను కోటిశ్వరులను చేయాలనే సంకల్పం అనుగుణంగా పేదరిక నిర్ములన సంస్థ-సెర్ప్ ఆదేశాల ప్రకారం జిల్లా లో ఇంకా సంఘాలలో చేరని ఆయా కేటగిరి వారీగా సంఘాలు చేయాల్సిన బాధ్యత సెర్ప్ సిబ్బంది, మండల సమాఖ్య ల పైన ఉన్నదని జిల్లా గ్రామీణభివృద్ధి శాఖ అధికారి రఘువరణ్ అన్నారు. జగిత్యాల జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో మహిళా శక్తి సంస్థ గత నిర్మాణం విభాగం అర్హులైన వృద్ధ మహిళలను వయోజన వృద్ధుల సంఘాలు, దివ్యంగా మహిళలను దివ్యంగా సంఘాలు, 15సంవత్సరాల నుండి 18సంవత్సరాల మద్యలో ఉన్న కిషోర బాలికల సంఘాలలో చేర్చడం, సంఘాలు చేయడం తదితర అంశాలపై ఏ పి ఎం, సీ సి లు, మండల సమాఖ్య అధ్యక్షురాళ్లు, సభ్యురాళ్లతో శిక్షణ తరగతులు నిర్వహించారు., గ్రామాల్లో గ్రామ పంచాయితీ లో ఉన్న ఓటరు లిస్టు, చేయుత పింఛన్లు, దివ్యంగుల పింఛన్ లిస్టు ప్రకారం స్వశక్తి సంఘాలలో ఉన్న వారిని గుర్తించి, ఇంకా సంఘాలలో లేని వారి వివరాలు సేకరించి సెర్ప్ నిర్దేశించిన నాలుగు రకాల సంఘాలను చేయాలనీ, అందుకోసం ఈ నెల 14వ తేది వరకు మండల, గ్రామ స్థాయి ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఈ నెల 15వ తేది నుండి 30వ తేదీ లోపు సంఘాలు ఏర్పాటు చేసి బ్యాంక్లల్లో ఖాతాలు తీయాలని తెలియ చేశారు ఇలా ఆయా కేటగిరి వారీగా సంఘాలలో చేరిన వారికి ప్రత్యేక రుణాలు ఇప్పించడం, శిక్షణ లు ఇప్పించడం, ఆదాయభివృద్ధి యూనిట్ల ను నెలకొల్పి వారికి ఆర్థికంగా బాసటగా నిలవడం, సామాజిక భద్రత, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, ఆయా ప్రభుత్వ సంస్థ లతో ఇతర సంక్షేమ పథకాలు అందేలా చేయడం లాంటి అంశాలు కల్పించలానే ఉద్దేశ్యం తో ఇట్టి సంఘాల ను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఇందుకోసం సెర్ప్ సిబ్బంది, గ్రామ స్థాయి సిబ్బంది వరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ శిక్షణ ఇవ్వడం జరిగింది. యూనియన్ బ్యాంక్ రీజినల్ మేనేజర్ అరుణ సవిత మాట్లాడుతు బ్యాంక్ లింకేజి కి సంబందించి అర్హులైన ప్రతి సంఘానికి అర్హత ని బట్టి ఇరవై లక్షల వరకు రుణాలు ఇవ్వడం జరుగుతుందని, ప్రభుత్వం ద్వారా వడ్డీ లేని ఋణాలు ఇవ్వడం జరుగుతుందని ఆయా మండలాల్లో ఉన్న ఆయా బ్యాంక్ లల్లో డాక్యుమెంట్లు ఇచ్చి లింకేజి ప్రగతి పెంచేలా కృషి చేయాలనీ అన్నారు., అంతకు ముందు ఆయా మండలాల నుండి వచ్చిన మండల సమాఖ్య అధ్యక్షురాళ్లు, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు, రూరల్ మండలం కి చెందిన అత్యంత సీనియర్ మరియు వ్యవస్థపాక సమాఖ్య అధ్యక్షురాలు రాజవ్వ ఆమె అనుభవాలు, అభిప్రాయాన్ని తెలియజేసి సభను ఉత్సాహ పరిచారు. ఈ కార్యక్రమం లో లీడ్ బ్యాంక్ మేనేజర్ రవికుమార్, జిల్లా సంక్షేమ అధికారి నరేష్, సెర్ప్ ఎపిడీ సునీత,జిల్లా ఐబీ డిపియం విజయ భారతి, మార్కెటింగ్ డిపియం రమేష్, ఫైనాన్స్ డిపియం నారాయణ, పింఛన్ డిపియం నాగేశ్వర్ రావు,జిల్లా కార్యాలయ ఎపియం లు త్రివేణి, వి.గంగాధర్, ఏ.శ్రీనివాస్, అహ్మద్ హుస్సేజ్ జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు డి.సరోజన, కార్యదర్శి ఎస్. ఆమని, కోశాధికారి సి. హెచ్. హరిత, అన్ని మండలాల ఎపియం లు, సి. సి. లు, మండల సమాఖ్య అధ్యక్షురాళ్లు, సభ్యురాళ్లు తదితరులు హాజరయ్యారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్వచ్ఛతా హీ సేవా






**కోరుట్ల ఆగస్ట్ 12 ప్రజాజ్యోతి ప్రతినిధి:**
కోరుట్ల పట్టణంలోని ప్రభుత్వ జానియర్ కళాశాలలో ఎన్ఎస్-ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా మంగళవారం సుమారు 50 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కళాశాల ప్రాంగణంలో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించి స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఇమ్రాన్ ఖాన్ మాట్లాడుతూ ప్రతి వాలంటీర్ వారానికి ఒక రోజు స్వచ్ఛతా హీ కార్యక్రమంలో పాల్గోని, కళాశాల ప్రాంగణాన్ని శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. దీనివల్ల సూక్ష్మ జీవులు క్రిమి కీటకాదులు రాకుండా, వర్షకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు రాకుండా మనం జాగ్రత్త పడ్డ వాళ్ళం అవుతామని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమతి ఎన్ఎస్ఎస్ పీవో గంగాప్రసాద్, అధ్యాపకులు నటరాజన్, హబీబ్, సుబ్రమణ్యం భోదనేతర సిబ్బంది పాల్గోన్నారు .

# శివ మార్కండేయ కోటి నవదుర్గ ఆలయంలో సామూహిక మంగళ గౌరీ వ్రతాలు



**కోరుట్ల ఆగస్ట్ 12 ప్రజాజ్యోతి ప్రతినిధి:**
కోరుట్ల పట్టణంలోని శ్రీ శివ మార్కండేయ కోటి నవదుర్గ దేవాలయంలో శ్రావణ మాస సందర్భంగా పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘ ఆధ్వర్యంలో మంగళవారం సామూహిక మంగళ గౌరీ వ్రతాలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు ప్రదీప్ శర్మ వైదిక నిర్వహణలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని సామూహిక మంగళ గౌరీ వ్రతాన్ని ఆచరించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘ అధ్యక్షులు గుంటుక ప్రసాద్, సంఘ కార్యవర్గం, యువత కార్యవర్గం పాల్గొని భక్తిశ్రద్ధలతో వైభవోపేతంగా మంగళ గౌరీ వ్రతాన్ని నిర్వహించారు.

# మొబైల్ ఫోన్ పోతే సంబదిత పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయండి

## జిల్లా పరిధిలో పోగొట్టుకున్న, చోరికి గురైన 27 లక్షల విలువగల

## 144 మొబైల్ ఫోన్లను బాధితులకు అందజేత : జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్




**జగిత్యాల, ఆగస్టు 12, (ప్రజాజ్యోతి):** మొబైల్ ఫోన్ పోయిన,చోరికి గురైనా %ఒఒఒ.ఎవఅతీ.స్త్రశీజ.ఱఅ% సెయిర్ అప్లికేషన్ సద్వినియోగం చేసుకోవాలి. సెల్ ఫోన్ పోయిన, చోరీకి గురైన ఆందోళన చెందవద్దని సెయిర్ ద్వారా తిరిగి పొందవచ్చని జిల్లా ఎస్పీ అన్నారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో పోగొట్టుకున్న, చోరి గురైన 27 లక్షల విలువగల 144 సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకొని బాధితులకు అప్పగించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోయిన లేదా చోరీకి గురైన మొబైల్ ఫోన్లను త్వరితగతిన పట్టుకోవడానికి సెయిర్ వెబ్సైట్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. సెయిర్ వెబ్సైట్లో వినియోగదారులు వివరాలను నమోదు చేసుకుంటే మొబైల్స్ ని ఈ పోర్టల్ ద్వారా సులభంగా స్వాధీనం చేసుకునే ఆస్కారం ఉంటుందని తెలిపారు. ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 1268 ఫోన్ లను రికవరీ చేసి బాధితులకు అందించడం జరిగిందని అన్నారు. సెల్ ఫోన్ల రికవరీ కోసం ప్రత్యేక టీం ఏర్పాటు చేయడం జరగిందని అన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్లో నోడల్ అధికారులను ఏర్పాటుచేసి శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. సెయిర్ ఆవశ్యకతను తెలుపుతూ ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. పోయిన సెల్ ఫోన్ పట్ల అశ్రద్ధ చేస్తే ఫోన్లలో ఉన్న వ్యక్తిగత ఆధారం గురించి నష్టాన్ని కాజేస్తుందన్నారు. ఇది వ్యక్తిగత సామాజిక భద్రతకు భంగం కలుగుతుందన్నారు. దొంగిలించిన ఫోన్లను నేరాలకు పాల్పడే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ సెయిర్ వెబ్సైట్లో వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. అదే విదంగా ఎవరైనా సెకండ్ హాండ్ ఫోన్ లు కొనే ముందు అప్లికేషన్లో అట్టి ఫోన్ యొక్క వివరాలను అనగా ఐ ఎం ఈ ఐ నంబర్లు నమోదు చేసి చెక్ చేసుకోవాలని తద్వారా అట్టి ఫోన్ ఆ ఫోన్ యొక్క స్టేటస్ తెలుస్తుంది అన్నారు. అదేవిధంగా ఎవరికైనా సెల్ఫోన్లు దొరికితే సంబంధిత పోలీస్ స్టేషన్లో గాని లేదా ఆ నెంబర్ వారికి ఫోన్ చేసి వారికి అప్పగించాల్సిందిగా సూచించారు. ఈ సందర్భంగా సాంకేతిక ఉపయోగించి మొబైల్ ఫోన్లో రికవరీ చేయడంలో ప్రతిభ కనబరిచిన ఐటి కోర్ ఇన్స్పెక్టర్ రఫీక్ ఖాన్ సెయిర్ టీం హెడ్ కానిస్టేబుల్ మహుముద్ , కానిస్టేబుల్ లుఅజర్ లను జిల్లా ఎస్పీ అభినందించారు. ఈ సందర్భంగా బాధితులు తమ యొక్క ఫోన్ పోయినా విధానాన్ని వారు ఫోన్ పోయినప్పుడు అవలంబించిన విధానాన్ని తెలియజేశారు. సాంకేతిక ఉపయోగించి పోయిన సెల్ఫోన్ల ను తిరిగి కనిపెట్టి తమకు ఇచ్చినందుకు బాధితులు ఎస్పీ కి ఆనందంతో కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుత సమాజంలో సైబర్ నేరగాళ్లు నూతన పద్ధతులను ఉపయోగించి వివిధ రూపాల్లో ప్రజలను బురిడి కొట్టించి డబ్బులు దండుకుని మోసాలకు పాల్పడుతున్నారని ఇలాంటి వాటిపై అందరు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

**1. ఆన్‌లైన్ డెలివరీ మోసాలు -**
అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి ఆన్‌లైన్ షాపింగ్ కంపెనీల ప్రత్యేక ఆఫర్ రోజులలో ఆర్డర్ చేసిన వస్తువులు రాకపోవడం, నకిలీ వెబ్‌సైట్లు ద్వారా మోసాలు జరుగుతున్నాయి. విద్యార్థులు, ఐటీ ఉద్యోగులు ఎక్కువగా బలవుతున్నారు. అధికారిక యాప్ లేదా వెబ్‌సైట్ ద్వారానే ఆర్డర్ చేయాలి.

**2. లోన్ మోసాలు**
రైతులు, గృహిణులను లక్ష్యంగా చేసుకుని నకిలీ లోన్ యాప్స్, వ్యక్తులు తప్పుడు వాగ్దానాలతో డబ్బు మోసం చేస్తున్నారు. అనుమతి లేని యాప్స్‌కు లేదా అపరిచితులకు వ్యక్తిగత వివరాలు ఇవ్వవద్దు.

**3. నకిలీ కస్టమర్ కేర్ మోసాలు**
వ్యాపారులు, స్వయం ఉపాధి దారులు నకిలీ హెల్ప్‌లైన్ నంబర్లకు కాల్ చేసి ఓటీపీ, బ్యాంక్ వివరాలు చెప్పడం వల్ల భారీ నష్టాలు చవిచూస్తున్నారు. అధికారిక వెబ్‌సైట్ లేదా బిల్లులోని నంబర్లను మాత్రమే ఉపయోగించాలి.

**4. స్టాక్ ఇన్వెస్ట్‌మెంట్ మోసాలు -**
స్టాక్ మార్కెట్‌లో అధిక లాభాలు వస్తాయని చెప్పి నకిలీ యాప్స్, వెబ్‌సైట్ల ద్వారా మోసగాళ్లు డబ్బు దోచుకుంటున్నారు. అధికారికంగా నమోదు అయిన బ్రోకరేజ్ సంస్థల ద్వారానే పెట్టుబడి పెట్టాలి.

**5. పార్ట్‌టైమ్ ఉద్యోగ మోసాలు**
ముఖ్యంగా విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని ఆన్‌లైన్‌లో తప్పుడు ఉద్యోగ ప్రకటనలు ఇచ్చి రిజిస్ట్రేషన్ ఫీజు పేరుతో డబ్బు వసూలు చేస్తున్నారు. ఉద్యోగాల కోసం గుర్తింపు ఉన్న ప్లాట్‌ఫామ్‌లను మాత్రమే ఉపయోగించాలి. ప్రజలు ఏదైనా సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ లేదా లో ఫిర్యాదు చేయాలి.

# అంగారక సంకష్టహర చతుర్థి సందర్భంగా గణపతికి గణపతి ఉపనిషత్ లతో అభిషేకం హారతి



**ధర్మపురి, ఆగష్టు 12,(ప్రజా జ్యోతి):** అంగారక సంకష్టహర చతుర్థి సందర్భంగాజగిత్యాల జిల్లా ధర్మపురి శ్రీలక్ష్మి నృసింహా స్వామి వారి అనుభంద దేవాలయం అయిన శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం లో గల గణపతికి గణపతి ఉపనిషత్ లతో అభిషేకం హారతి మంత్రపుష్పం కార్యక్రమములు అత్యంత వైభవంగా నిర్వహించబడినది. ఈ కార్యక్రమములో దేవస్థానం ట్రస్ట్ బోర్డు అద్యక్షులు జక్కు రవీందర్ ట్రస్ట్ బోర్డ్ సభ్యులు బొల్లారం పోచయ్య గుడ్ల రవీందర్ రాపర్తి సాయికిరణ్ , సూపరింటెండెంట్ కిరణ్ , సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్ వేదపండితులు పాలెపు ప్రవీణ్ కుమార్ శర్మ , స్థానిక వేదపండితులు మధు రామ శర్మ , కాకెరి గోపాల్ శర్మ , జనుమంచి రాములుశర్మ , అర్చకులు విశ్వనాథ శర్మ బొజ్జ సంతోష్ కుమార్ , బొజ్జ రాజగోపాల్ ద్యావళ్ల సాయికుమార్ అదిక సంఖ్యలో భక్తులు గ్రామస్థులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ అరెస్ట్ ను ఖండించిన జువ్వాడి కృష్ణారావు



**కోరుట్ల ఆగస్ట్ 12 ప్రజాజ్యోతి ప్రతినిధిః** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత పార్లమెంట్ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ, ఇతర ఇండియా కూటమి ఎంపీలను కేంద్ర ప్రభుత్వం నిరంకుశంగా అరెస్ట్ చేయడాన్ని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ దేశంలో ఎన్నికల నిర్వహణలో సిఈసి పూర్తిగా విఫలమై, పాలక బీజేపీకి లబ్ది చేకూరే విధంగా పని చేసిన విషయం రాహుల్ గాంధీ ఆధారాలతో ప్రజల ముందు ఉంచారని, దానికి సమాధానం చెప్పకుండా కేంద్ర ప్రభుత్వం గాంధేయ పద్ధతిలో అహింసాయుతంగా నిరసన తెలిపిన రాహుల్ గాంధీ, తదితరులను అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి రాజోజి సదానందచారీ, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కళాబృందాలచే తడి, పొడి, హానికరమైన చెత్త, ప్లాస్టిక్ పై అవగాహన



**కోరుట్ల ఆగస్ట్ 12 ప్రజాజ్యోతి ప్రతినిధిః** తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వంద రోజుల ప్రణాళికలో భాగంగా కోరుట్ల మున్సిపల్ కమిషనర్ రవీందర్ ఆధ్వర్యంలో మంగళవారం కళాబృందాలతో తడి చెత్త, పొడి చెత్త, హానికరమైన చెత్త, డెంగ్యూ మలేరియా, ప్లాస్టిక్ పైన పాటల రూపంలో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని గడి మార్కెట్ ఏరియా, వివేకానంద నగర్, నంది చౌరస్తా, కొత్త బస్టాండ్ ప్రాంతాలలో కళాబృందాలు ప్రదర్శనల ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రవీందర్ మాట్లాడుతూ కళా బృందాల ద్వారా తడి చెత్త, పొడి చెత్త, హానికారమైన చెత్త గురించి, సింగిల్ యూస్ ప్లాస్టిక్ గురించి కళాబృందాలతో అవగాహన కల్పించినట్లు తెలిపారు. ప్రజలు ఇంటి నుంచి వచ్చే చెత్తను తడి చెత్త, పొడి చెత్త, హానికరమైన చెత్తలుగా వేరు చేసి, మున్సిపల్ ఆటోలకు అందించాలని కోరారు. రోడ్ల మీద, మురికి కాలువల్లో ఎక్కడపడితే అక్కడ చెత్తను పారవేసినచో దోమలు, ఈగలు వ్యాప్తి చెంది, ప్రజలు అనారోగ్యానికి గురవుతారని, కావున చెత్త ఎక్కడపడితే అక్కడ వెయ్యరాదని అన్నారు. చెత్తను ఎక్కడ పడితే అక్కడ పారేసిన యెడల జరిమానాలు విధించబడతాయని హెచ్చరించారు. ఇంటి చుట్టుపక్కల ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కోరుట్ల పట్టణంలో ఉన్న వాణిజ్య సంస్థలందరూ ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని కోరారు. లేనియెడల జరిమానా విధించడంతోపాటు షాప్ సీజ్ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్, మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్, అకౌంటెంట్ ఆఫీసర్ శివకుమార్, ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్, టి.ఎం.సి శ్రీరామ్ గౌడ్, మెప్మా సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, ఆర్పిలు, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# మాసాలన్నింటిలో శ్రావణమాసం ప్రత్యేక ప్రాధాన్యతను కలిగివుంది



**జగిత్యాల, ఆగస్టు 12, (ప్రజాజ్యోతి):** శుభకార్యాలకు ద్వారాలు తెరుస్తూ ఆనందాన్ని ఇస్తుందని పురాణాలు చెబుతున్నాయి. శ్రవణా నక్షత్రంతో పౌర్ణమి చంద్రుడు కూడిన మాసమే 'శ్రావణ మాసం'గా భావించబడుతోంది. ఈ మాసంలోనే శ్రీకృష్ణుడు, వామనుడు, హయగ్రీవుడు అవతరించినట్టు పురాణాలు చెబుతున్నాయి. దీనిని బట్టి ఈ మాసం నారాయణుడికి ఎంత ఇష్టమో అర్థమవుతోంది. కార్తీకమాసం శివకేశవులకి ఎంత ఇష్టమైనదో, శ్రావణ మాసం లక్ష్మీపార్వతులకి అంత ప్రీతికరమైనది. సాధారణంగా శుక్రవారాన్ని ఎంతగానో ఇష్టపడే లక్ష్మీదేవి, శ్రావణ మాసంలో వచ్చే శుక్రవారం రోజుని మరింత ఇష్టపడుతుంది. వేంకటేశ్వరస్వామిది 'శ్రవణా నక్షత్రం' అందువలన ఈ మాసం అంటే అమ్మవారు ప్రత్యేకమైన అభిమానాన్ని చూపుతుంది. శ్రావణ మాసంలో మంగళవారం శుక్రవారం పౌర్ణమి విశిష్టమైనవిగా చెబుతుంటారు. శ్రావణ సోమవారం రోజున చేసిన శివారాధన అద్భుతమైన ఫలితాలను ఇస్తుందని మహర్షులు చెప్పడం జరిగింది. ఈ కాలంలో సాక్షాత్తు విష్ణు మూర్తి కూడా శివరాధాన చేస్తాడట. అందువలన ఈ రోజున పరమ శివుడిని భక్తితో అభిషేకించిన వారిని ఆయనతో పాటు విష్ణువు కూడా అనుగ్రహిస్తాడని అంటారు. ఇక అమ్మవారిని మంగళ గౌరీ అంటారు కనుక మంగళవారం రోజున అమ్మవారిని పూజిస్తూ 'శ్రావణ మంగళ వారం' నోము నోచుకుంటూ వుంటారు. తమ సౌభాగ్యాన్ని కాపాడమంటూ వివాహిత స్త్రీలు అత్యంత భక్తి శ్రద్ధలతో ఈ నోము నోచుకుంటారు. ఈ శ్రావణ మాసపు శుక్రవారం రోజున మహాలక్ష్మిని ఆరాధించడం వలన సకల సంపదలు లభిస్తాయని చెబుతారు. అదే విధంగా గోలక్ష్మి (ఆవు)ని పూజించిన వారికి సమస్త దేవతలను పూజించిన ఫలితం దక్కుతుందని అంటారు. ఈ రోజున అమ్మవారిని భక్తి శ్రద్ధలతో పూజించి 'కనకధారా స్తోత్రం' చదువుకున్నట్టయితే, సిరిసంపదలు కలుగుతాయి. ఈ శ్రావణ మాసం పెళ్ళి అయిన, లేక పెళ్ళి కాని అడవాళ్ళకి చాలా ముఖ్యమైనది. ఈ శ్రావణ మాసంలో ప్రత్యేకమైనవి శుక్రవారాలు, మంగళవారాలు ఈ మాసంలో 4 శుక్రవారాలని శ్రావణ శుక్రవారాలు అని అంటారు ఈ 4 శుక్రవారాలు ఉదయాన్నే లేచి తలంటు స్నానం చేసి అమ్మవారిని పూజిస్తారు. ఇందులో 2వ శుక్రవారం చాలా ముఖ్యమైనది అది శుక్ల పక్ష పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం ఆ రోజే "వరలక్ష్మీ వ్రతం" చేసుకుంటాము. ఇది ముఖ్యంగా పెళ్ళి అయిన ముత్తైదువులు చేసుకుంటారు. ఈ వ్రతం వల్ల లక్ష్మీ దేవి కృపా కటాక్షాలు అందుకుని సకల సిరి సంపదలు పుత్ర పౌత్రభివృధి సుఖసంతోషాలు కలుగుతాయని ప్రతీతి. ఆ రోజు ఉదయాన్నే తలంటు స్నానం చేసి అమ్మవారికి ఇష్టమైన నైవేద్యాలు చేసి పూజా గృహంలో లక్ష్మీ దేవి కలశాన్ని అలంకరించి బంగారంతో చేసి ఉన్న లక్ష్మీ రూపు అమ్మవారికి పెట్టి అష్టోత్తరం పఠించి వ్రత కథ చదువుకుని నైవేద్యం సపర్పించిన తరువాత సంధ్యా సమయమున ముత్తైదువులని పిలిచి తాంబూలాలు ఇవ్వాలి. ఈ విధంగా 2 వ శుక్రవారం వరలక్ష్మీ వ్రతము ఆచరించాలి. ఒక వేళ 2వ శుక్రవారం కుదరక పోతే 4 వరాల్లో ఏదో ఒక శుక్రవారం చేసుకోవచ్చు.

# గాయత్రి జూనియర్ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి): ఆగస్టు 12:** మంగళవారం పెద్దపల్లి జిల్లాలోని గాయత్రి జూనియర్ కళాశాలలో అట్టహాసంగా ఫ్రెషర్స్ డే వేడుకలు నిర్వహించడం జరిగింది. గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్, గాయత్రి విద్యానికేతన్ కరస్పాండెంట్ అల్లెంకి రజిని శ్రీనివాస్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ ఇంటర్ విద్య అనేది చాలా ప్రాముఖ్యమైనది అని విద్యార్థులు కష్టపడి చదివి అత్యున్నత స్థాయిలో ఎదగాలని మన కళాశాలలో ప్రతి సంవత్సరం ఇంటర్ విద్యలో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధిస్తున్నారని వారికి అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా ఈ సంవత్సరం అత్యున్నత ఫలితాలు సాధించాలని సూచనలు చేశారు. అదేవిధంగా అల్లెంకి రజిని శ్రీనివాస్ మాట్లాడుతూ ఒక శిలను శిల్పి ఏ విధంగా తన నైపుణ్యంతో శిల్పంగా మారుస్తాడో అదేవిధంగా గురువులు విద్యార్థులను అన్ని రంగాలలో నైపుణ్యం ఉన్న వ్యక్తులుగా తయారుచేస్తారు, కాబట్టి గురువులు చెప్పినట్లుగా సక్రమంగా నడుచుకొని భవిష్యత్తులో ఎదగాలని సూచనలు చేశారు. కే అనుశ్రీ 464/470,బి. శ్రీ హర్షిని



460/470 (ఎంపీసీ) సనా మహవీన్ 436/440 (బైపిసి) లక్ష్మీప్రియ 450/500 (సిఈసి) అదేవిధంగా ఏడుగురు అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ఘనంగా సత్కరించడం జరిగింది. అదేవిధంగా గాయత్రి జూనియర్ కళాశాలలో పని చేసే ఆయమ్మకు నిత్యవసర సరుకులు , డబ్బులు ఇవ్వడం జరిగింది. విద్యార్థుల నృత్యాలు అందరిని అలరించాయి ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కుమార్ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# పాఠశాలలో సౌకర్యాల పట్ల సంతృప్తి వ్యక్తం



**బీర్ పూర్, ఆగస్టు12 , (ప్రజాజ్యోతి):** సారంగాపూర్ మండల కేంద్రంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని స్థానిక శాసన సభ్యులు డా.సంజయ్ కుమార్ ఆకస్మికంగా సందర్శించి. పాఠశాల బోధన తరగతులు, భోజన వసతులు, వసతి గృహానిర్వహణ, స్టోర్ రూమ్, వంట గది శుభ్రత, విద్యార్థినుల హాజరు, తదితర అంశాలను పరిశీలించారు. విద్యార్థినుల అభ్యాసం, సౌకర్యాలపై అధ్యాపకులతో చర్చించి, విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. పాఠశాలలో సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, చిన్న చిన్న సమస్యలు తక్షణమే పరిష్కరించాలని, ఆదేశించారు. పాఠశాలలో సౌకర్యాల పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ విద్యార్థులకు బిస్కెట్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే సందర్శనతో విద్యార్థినులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గంగాధర్, ఎంఈఓ కిషోర్, సీఐ సుధాకర్, ఎస్సై గీత, మండల ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వాణి, ఉపాధ్యాయులు, హాస్టల్ వార్డెన్లు, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

# జనంలోకి మనుబోతు

**కొడిమ్యాల,ఆగస్ట్ 12,(ప్రజాజ్యోతి):** అడవులు విస్తీర్ణం నానాటికీ తగ్గిపోతుండటంతో జంతువులకు ఆహారం దొరక్క జనావాసాల్లోకి వస్తున్నాయి. కొడిమ్యాల మండలం కోనాపూర్ గ్రామంలో సమీప అటవీ ప్రాంతం నుండి జనవాసంలోకి వచ్చిన మనుబోతును అటవీ అధికారులు పట్టుకున్నారు. వేట కుక్కలు వెంబడించడంతో మనుబోతు స్వల్ప గాయాలతో గ్రామంలోకి చొరబడింది. దీంతో గ్రామస్తులు అటవీశాఖ అధికారులకు సమాచారం ఇవ్వడంతో బేస్ క్యాంప్ సిబ్బంది మహేందర్ అక్కడికి చేరుకొని గాయపడిన మనోబోతును పట్టుకుని చికిత్స అందించి అనంతరం అటవీ ప్రాంతంలో విడిచిపెట్టారు.



# సెప్టెంబర్ 1న జరిగే సిపిఎస్ రద్దు కోసం మహాధర్నా పోస్టర్ ఆవిష్కరణ




**జగిత్యాల టౌన్, ఆగస్ట్12, ప్రజాజ్యోతి:** జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో 2025 ఆగస్ట్12 మంగళవారం రోజున సాయంత్రం పి ఆర్ టి యు టి ఎస్ ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు పింగళి శ్రీపాల్ రెడ్డి పిలుపు మేరకు కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ పెన్షన్ విద్రోహ దినం అయినా సెప్టెంబర్ ఒకటో తేదీన పి ఆర్ టి యు టీఎస్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహించ తలపెట్టిన మహాధర్నా పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం మంగళవారం రోజున జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణలో పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల్ జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయినపల్లి ఆనందరావు యాల్ల అమర్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో టి జేఏసీ జగిత్యాల జిల్లా శాఖ కన్వీనర్ కో కన్వీనర్ నాగేందర్ రెడ్డి రావి బాబు జిల్లా రెవెన్యూ సర్వీస్ అధ్యక్షులు వకీల్ ఆవిష్కరించారు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో సిపిఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేసి ఓ పి ఎస్ విధానం ను పునరుద్ధరించాలని వారు కోరారు కేంద్ర ప్రభుత్వ మెమో నెంబర్ 57 ,58 లను అనుసరించి 2004 సంవత్సరం కు నోటిఫికేషన్ ద్వారా ఎంపిక 2004 తర్వాత ఉద్యోగం పొందిన ఉద్యోగ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు కేంద్ర ప్రభుత్వం వెంటనే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు యూపీఎస్ విధానాన్ని రద్దుచేసి ఓ పి ఎస్ విధానాన్ని పునరుద్ధరించాలని వారు కోరారు మహా ధర్నాకు వేలాదిగా ఉద్యోగ ఉపాధ్యాయులు తరలి రావాలని వారు కోరారు.

# శ్రీ లోక మాత పోచమ్మ తల్లి 63 వార్షికోత్సవ కర పత్రిక ఆవిష్కరణ

**జగిత్యాల టౌన్, ఆగస్ట్ 12, ప్రజాజ్యోతి:** జగిత్యాల పట్టణంలో కొలువై ఉన్నశ్రీ లోక మాత పోచమ్మ తల్లి దేవాలయ నందు లోక కళ్యాణర్థం కొరకు జరిగే 63వ వార్షికోత్సవం 2025 ఆగస్ట్20 బుధవారం నుండి 2025ఆగస్ట్23 శనివారం వరకు జరుగు ఉత్సవ కరపత్రం ని జగిత్యాల ఆర్ డి ఓ పులి మధుసూదన్ చేప్రత్యేక పూజలు జరిపి వార్షికోత్సవ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు గాజుల రాజేందర్ , నాగమల్ల మనోహర్, గాజోజి రాజగోపాల్చారి,రేపల్లెహరికృష్ణ,ఆయిల్లచంద్రప్రకాష్,ములస్త%శీ%ముని ధర్,ములస్త%శీ% కుమార్,కొయ్యడ సత్యనారాయణ, శ్రావణ్, వినీత్ రావు, హరికృష్ణ వడ్లూరి, ఆలయ పూజారి అంగడి మఠం చరణ్ , తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు సమాజం గుర్తించేలా ఎదగాలి

పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య




**సుల్తానాబాద్ ఆగస్టు 12 (ప్రజా జ్యోతి) :**
విద్యార్థులు సమాజం గుర్తించేలా ఎదగాలని పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య అన్నారు కరీంనగర్ ఎమ్మెస్ కే సొసైటీ కి చెందిన వారు మంగళవారం సుల్తానాబాద్ మండలంలోని భూపతిపూర్ ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్స్ స్కూల్ బ్యాగ్స్ ఆట వస్తువులతో పాటు షూ టీవీ సుమారు 50 మంది విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్ ను అందించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య హాజరై వారి చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్క విద్యార్థి సమాజం గుర్తించేలా ఎదగాలని వారి ఎదుగుదలను వారి కుటుంబాన్ని కి అండగా నిలుస్తారని ప్రతి విద్యార్థి పట్టుదలతో విద్యను అభ్యసించాలని ప్రభుత్వ పాఠశాలలో అత్యధిక సౌలతలను ప్రభుత్వం చేకూర్చుతుందని అన్నారు అలాగే ఎమ్మెస్ కే సొసైటీ ప్రతినిధులను అభినందించారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ బషీరుద్దీన్ ఎంఈఓ ఆరేపల్లి రాజయ్య ప్రధానోపాధ్యాయులు కవిత పుష్పలత ఉపాధ్యాయులు పద్మ ప్రసన్న దుగ్యాల శ్రీనివాసరావు ఎమ్మెస్ కే ప్రతినిధులు కోటేశ్వర్ గౌతమ్ తో పటు పలువురు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ వైద్యాధికారులకు ఇండక్షన్ శిక్షణ కార్యక్రమం



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), ఆగస్టు 12:**
జిల్లా వైద్యా ఆరోగ్యశాఖ లో కాంట్రాక్ట్ పద్ధతిన నూతనంగా నియమింపబడిన వైద్యాధికారులకు జిల్లా వైద్య , ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి. అన్నా ప్రసన్న కుమారి ఇండక్షన్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారి ఉద్యోగము యొక్క విధి విధానాలు, ఆరోగ్య సేవలు అందించే విధానాలను తెలియజేశారు. జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమము, జాతీయ కుష్ఠ వ్యాధి నిర్మూలన, హెచ్.ఐ.వి., తెలంగాణ హబ్ డయాగ్నోస్టిక్స్, మాతా, శిశు ఆరోగ్యం, వ్యాధి నిరోధక టీకా కార్యక్రమము, జాతీయ కీటక జనిత వ్యాధుల నివారణ కార్యక్రమము, జాతీయ అసంక్రామిత వ్యాదుల నియంత్రణ కార్యక్రమము లు వారికి వివరించి వాటిని ఎలా వారి పరిధిలో అమలుపరచాలి అనే వాటి పైన శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమములో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ బి. శ్రీరాములు, డాక్టర్ వి. వాణిశ్రీ, డాక్టర్ కె.వి. సుధాకర్ రెడ్డి, డాక్టర్ బి. కిరణ్ కుమార్ మరియు నూతనంగా నియమించబడిన వైద్యాధికారులు పాల్గొన్నారు.

## పెండింగ్ అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, (ప్రజా జ్యోతి), ఆగస్టు-12:-**
జిల్లాలో పంచాయతీరాజ్ శాఖ ద్వారా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖ పై సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్ష నిర్వహించారు. సిసి రోడ్లు, ఆసుపత్రి మరమ్మత్తులు, సబ్ సెంటర్ల నిర్మాణం పనులు పురోగతి వివరాలను తెలుసుకొని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలోని హెల్త్ సెంటర్స్ మరమ్మత్తు పనులు, సబ్ సెంటర్ భవనాలు, పాఠశాలల మరమ్మత్తు, కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు, రెసిడెన్షియల్ పాఠశాలల ,హాస్టల్స్ మరమ్మత్తు పనులకు నిధులు మంజూరు చేయడం జరిగిందని, అందుబాటులో ఉన్న నిధులను వినియోగించుకుంటూ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ తరపున మంజూరు చేసిన అభివృద్ధి పనులు త్వరగా గ్రౌండ్ అయ్యేలా చూడాలని అన్నారు. పంచాయతీరాజ్ శాఖ ద్వారా పూర్తిచేసిన అభివృద్ధి పనులకు సంబంధించి బిల్లుల చెల్లింపు సకాలంలో జరిగేలా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో ఈఈ పంచాయతీరాజ్ గిరీష్ బాబు, సిపిఓ రవీందర్, కలెక్టరేట్ ఏవో శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మోర్ సూపర్ మార్కెట్ లో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు

**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 12, (ప్రజాజ్యోతి):**
మంగళవారం కరీంనగర్ ఫుడ్ సేఫ్టీ డిపార్ట్మెంట్ మోర్ సూపర్ మార్కెట్ లో తనిఖీలు నిర్వహించి గడువు దాటిన వస్తువులకు నోటీస్ లు జారీ చేసింది.. కరీంనగర్ కమాన్ చౌరస్తాలో గల మోర్ సూపర్ మార్కెట్ లో గడువు దాటిన నిత్యవసర సరుకులు అమ్ముతూన్నారన్న సమాచారం మేరకుకరీంనగర్ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోల్, గెజిటెడ్ ఫుడ్ ఇన్స్పెక్టర్ ఆదేశాల ప్రకారం ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ అంకిత్ రెడ్డి మంగళవారం సాయంత్రం తనకిలు నిర్వహించారు. ఈ యొక్క తనిఖీ లో మొదలగు గడువు దాటిన నిత్యవసర వస్తువులను గుర్తించి వాటిని డిస్పోస్ చేసి,నోటీస్ ఇవ్వడం జరిగిందన్నారు.




## జంగాలపల్లి గ్రామం రోడ్డు వెడల్పు కుదింపు



**ఎన్టిపిసి ,(ప్రజా జ్యోతి), ఆగస్టు 12:**
రామగుండం నూతన 2వ డివిజన్ జంగాలపల్లి గ్రామ రోడ్డు వెడల్పును కుదించినందుకు గ్రామ ప్రజలు ఎమ్మెల్యే మక్కాన్సింగ్ కొరకు మున్సిపల్ అధికారులకు సహకరించిన పట్టణ అధ్యక్షుడు ఈదునూరు రవికి ప్రజల కృతజ్ఞతలు తెలిపారు. సందర్భంగా వారు మాట్లాడుతూ 30 ఫీట్ల రోడ్డు వెడల్పు చేస్తే 40 సంవత్సరాల నుంచి నివసిస్తున్న జంగాలపల్లి గ్రామస్తుల ఇల్లు పోయే ప్రమాదం ఉన్నందువల్ల అధ్యక్షులు ఈదునూరి రవి ఆధ్వర్యంలో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ ను కలిశామని వెంటనే ఎమ్మెల్యే మున్సిపల్ సంబంధిత అధికారులను ఇళ్లకు నష్టం జరగకుండా చూడాలని ఆదేశించడంతో నేడు మున్సిపల్ అధికారులు జంగాలపల్లి గ్రామాన్ని సందర్శించి రోడ్డు పనులు పరిశీలించి, రోడ్డు వెడల్పు వేస్తే ఇళ్లను కూల్చివేసే ప్రమాదం ఉన్నందున రోడ్డు వెడల్పు కుదింపు చేసేందుకు అంగీకరించినారు. తమ కోరిక మేరకు రోడ్డు కుదించిన అధికారులకు సహకరించిన ఎమ్మెల్యేకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈదునూరి రవి బిసి సెల్ డివిజన్ అధ్యక్షుడు మెరుగు తిరుపతి సిహెచ్ అంజన్న బి శ్రావణ్ సిహెచ్ మహేష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

